# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 30, ఆగష్టు 2025 | 16 పేజీలు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : రెవెన్యూ వ్యవస్థలో వినూత్న సంస్కరణలు, మార్పులు రాకముందు సాదా బైనామాలకు ప్రాధా న్యత ఇచ్చేవారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, ధరణి, భూభారతి తదితర పోర్టర్లు లేకముందు తెల్ల కాగితాల మీద, అగ్రిమెంట్ల మీద భూముల కొనుగోలు, అమ్మకాలు రాసుకునేవారు. వాటి ప్రకారం భూమి యాజమాన్య హక్కు రైతులు పొందారు. అందుకు అనుగుణంగా సాగు చేసుకుంటూ పల సాయం పొందారు. రాను రాను రెవెన్యూ వ్యవస్థలో కొత్త సంస్కరణలు రావడంతో సాదా బైనామాల సమస్య పక్కకు నెట్టి వేయబడింది. సమస్యకు పరిష్కారం దొరకకపోవడంతో రెవిన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. గత ఐదు సంవత్సరాలుగా సాదా బైనామాల దరఖాస్తు లు పెండింగ్ లో ఉన్నాయి.







## సాదా బైనామాల సమస్యకు
# మోక్షం

- క్రమబద్ధీకరణకు అనుమతిచ్చిన కోర్టు
- ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న రైతులు
- భారీ సంఖ్యలో దరఖాస్తులు
- రాష్ట్రంలో ఇప్పటివరకు 13 సార్లు సాదా బైనామాల క్రమబద్ధీకరణ
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు




2వ పేజీలో...

## తహసీల్దార్ ఇంట్లో
# ఏసీబీ సోదాలు..

**5కోట్లకు పైగా ఆస్తులు ఉన్నట్లు అంచనా..**

హన్మకొండ బ్యూరో. ప్రభాతవార్త : వరంగల్ జిల్లా ఫోర్ట్ వరంగల్ మండల తహసీల్దార్ బండి నాగేశ్వరరావుపై అవినీతి నిరోధక శాఖ దాడులు జరిపింది. ఆయన చట్టబద్ధ ఆదా యానికి మించి అక్రమ ఆస్తులు కలిగి ఉన్నట్టు బయట పడటంతో కేసు నమోదు అయింది. శుక్రవారం జరిగిన ఈ దాడుల్లో అధికారులు ఏడు చోట్ల దాడులు చేపట్టారు. ఇందులో ఆయన ఇల్లు, కుటుంబ సభ్యుల ఇళ్లు, ఆఫీస్ సహా పలు ప్రదేశాలు ఉన్నాయి.



2వ పేజీలో...

## వరదకు జలగలంచ
# అతలాకుతలం



2వ పేజీలో...

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, గత రెండు రోజులుగా ములుగు జిల్లాల కురుస్తున్న వర్షాలకి జిల్లాలోని లో లెవల్ వంతెనలు, లోతట్టు ప్రాంతాల రహదారులు వరద ఉధృతికి ధ్వంసమై జిల్లాకి తీరని నష్టం మిగిల్చాయి. 163వ జాతీయ రహదారిపై ఉన్న మొండ్యల తోగు, జలగలంచ వాగుల ప్రవాహానికి జాతీయ రహదారిపై ప్రయాణం ప్రస్తుతానికి ప్రాణ సంకటంగా మారింది. రోడ్ల ధ్వంసంతో పాటు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వరి పంట జిల్లావ్యాప్తంగా సుమారు 1500 ఎకరాలకు పైగా వరద ముంపు కి గురైనట్టు సమాచారం.

- జలరక్కసి గుప్పిట్లో 163వ జాతీయ రహదారి
- కోతకు గురైన మండల తోగు
- వరద ఉధృతితో అంతరాష్ట్ర సరిహద్దు రహదారి మూసివేత
- టేకులగూడెం వద్ద జాతీయ రహదారిని తాకిన గోదావరి ముంపు
- ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేసిన పోలీసు యంత్రాంగం

# అక్రమ నిర్మాణాలు...

అడ్డగోలుగా అనుమతులు..

పిర్యాదు చేసినా పట్టించుకోని వైనం..

కోర్టు ఆదేశాలతో కదలిన మున్సిపాలిటి యంత్రాంగం

భూపాలపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త: భూపాలపల్లి పట్టణంలో మున్సిపాలిటి అధికారుల ఆగడాలు బయటపడుతున్నాయి. నిభందనలకు విరుద్దంగా భవన నిర్మాణాలకు అనుమతులను ఇస్తూ సొమ్ము చేసుకుంటు న్నట్లు తెలుస్తోంది. మున్సిపాలిటి అధికారులు నిభందనలకు విరుద్దంగా భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారని, చట్టపరంగా చర్యలు తీసుకోవా లని పిర్యాదులు అందినా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ ఎటువంటి చర్యలు తీసుకోకపోవ టంతో ఎట్టకేలకు భూపాలపల్లి పట్టణంకు చెందిన తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్పికే సాగర్ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ను ఆశ్రయించారు.




2వ పేజీలో...

# సాదా బైనామాల సమస్యకు మోక్షం

### క్రమబద్ధీకరణకు అనుమతిచ్చిన కోర్టు
### ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న రైతులు
### భారీ సంఖ్యలో దరఖాస్తులు
### రాష్ట్రంలో ఇప్పటివరకు 13 సార్లు సాదా బైనామాల క్రమబద్ధీకరణ
### హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** రెవెన్యూ వ్యవస్థలో వినూత్న సంస్కరణలు, మార్పులు రాకముందు సాదా బైనామాలకు ప్రాధా న్యత ఇచ్చేవారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, ధరణి, భూభారతి తదితర పోర్టర్లు లేకముందు తెల్ల కాగితాల మీద, అగ్రిమెంట్ల మీద భూముల కొనుగోలు, అమ్మకాలు రాసుకునేవారు. వాటి ప్రకారం భూమి యాజమాన్య హక్కు రైతులు పొందారు. అందుకు అనుగుణంగా సాగు చేసుకుంటూ పల సాయం పొందారు. రాను రాను రెవెన్యూ వ్యవస్థలో కొత్త సంస్కరణలు రావడంతో సాదా బైనామాల సమస్య పక్కకు నెట్టి వేయబడింది. సమస్యకు పరిష్కారం దొరకకపోవడంతో రెవిన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. గత ఐదు సంవత్సరాలుగా సాదా బైనామాల దరఖాస్తు లు పెండింగ్ లో ఉన్నాయి. గత ప్రభుత్వాలు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వము దరఖాస్తులు చేసుకోవాలంటే రైతులు మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్నారు. పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న క్రమంలో హైకోర్టులో దాఖలైన పిటీషన్ కొట్టివేస్తూ సాదా బైనామాల క్రమబద్ధీకరణకు హైకోర్టు లైన్ క్లియర్ చేయడంతో రైతులు హర్ష వ్యక్తం చేస్తున్నారు. సాదా బైనమాల క్రమబద్ధీకరణ నిమిత్తం ప్రభుత్వం 2020 అక్టోబర్ 12న జారీ చేసిన జీవో నెంబర్ 112 ను సవాల్ చేస్తూ రాష్ట్రానికి చెందిన ఒక రైతు హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీంతో సాదా బైనమాల క్రమబద్ధీకరణ ఆపాలని కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో భూభారతి చట్టం 2025లో అమల్లోకి వచ్చిన నేపథ్యంలో పిల్ చెల్లదని కోర్టులో వాదించారు. కొత్త చట్టం వచ్చిన నేపథ్యంలో 2020లో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు రద్దు చేయాలని కోరారు. వాదనలు జరిగిన అనంతరం కోర్టు ఇచ్చిన స్టేను ఎత్తి వేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో సన్న చిన్న కారు రైతులకు ఎంతో ప్రయోజనం కలగనుంది. రాష్ట్రంలో ఇప్పటివరకు 13 సార్లు సాదా బైనామాల క్రమబద్ధీకరణ జరిగింది. మొదటి సారిగా 1989లో జీవో నెంబర్ 570 ప్రకారం క్రమబద్ధీకరణ చేశారు. 2017లో 13వ సారీ సెక్షన్ 5ఏకు సవరణ ద్వారా క్రమబద్ధీకరణ జరిగింది. 2020 జీవో 121 ప్రకారం ఇప్పుడు ప్రక్రియ పూర్తికానుంది. ఇది ఇలా ఉండగా ఉమ్మడి జిల్లాలో సాదా బై నామాలకు సంబంధించి వేలల్లో దరఖాస్తులు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నాయి. ధరణి పోర్టల్ ద్వారా సమస్య పరిష్కారం కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. భూభారతి వచ్చిన తర్వాత మోక్షం కలుగుతుందని ఆశించారు. కోర్టు ఆదేశాలతో సమస్య పరిష్కారానికి మోక్షం ఐదు సంవత్స రాలుగా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ఇక కోర్టు తీర్పుతో క్రమబద్ధీకరణ జరుగుతుందని నమ్మకం రైతుల్లో ఏర్పడింది. జూన్ రెండు నుంచి రాష్ట్రంలో భూభారతి చట్టం పూర్తిస్థాయిలో అమలు జరుగుతున్న సంగతి తెలిసిందే. 2014 జూన్ రెండులోపు సాదా బైనామాల ద్వారా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్లు చేసుకోలేని వారి భూములను రెవెన్యూ భూ దస్త్రాల ప్రక్షాళన చేసి పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేసేందుకు ప్రభు త్వము 2020 అక్టోబర్ 1 నుండి 31 వరకు అవకాశం కల్పించింది. ఆ తర్వాత గడువు నవంబర్ 10 వరకు పొడిగించింది. మీసేవ కేంద్రాల ద్వారా స్వీకరించారు. 2020 అక్టోబర్ 24న అప్పటి ప్రభుత్వము ధరణి పోర్టల్ ప్రవేశ పెట్టడంతో సాదా బైనామాల దరఖాస్తులు పరిష్కారం కాలేదు. ధరణిలో పలు సమస్యలు ఏర్పడడంతో ఆరోపణలు వచ్చాయి. భూభారతితో సమస్యలన్నీ తీరుతాయని రైతులు ఆశించారు. ప్రస్తుతం కోర్టు తీర్పుతో సాదా బైనామాల సమస్యకు మోక్షం కలగనుంది.

### ఆరు నెలల్లో పరిష్కారం..

రాష్ట్రంలో 9.26 లక్షల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు అధికారులు పేర్కొం టున్నారు. ప్రక్రియను ప్రారంభిస్తే సాదా బై నామాల సమస్య పరిష్కారానికి 6 నెలలు పట్టే అవకాశం ఉంది. భూభారతి చట్టం అమల్లో ఉన్నందున ఆర్ ఓఆర్ చట్టం ప్రకారం ఈ దరఖాస్తులను పరిష్కరించాలి. ముందుగా ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలి. ఆ తర్వాత భూమిని అమ్మిన వారికి ఆర్డిఓ నోటీసులు జారీ చేస్తారు. నోటీసులు అనంతరం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. సాదా బైనమాలపై రాసుకున్న లావాదేవీలు సరైనదా కాదా చుట్టుపక్కల రైతుల అభిప్రాయాలను కూడా తెలుసుకుంటారు. వాస్తవమని తేలితే ప్రత్యేక ఆర్డరు ఇచ్చి రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంపు డ్యూటీ కట్టి క్రమబద్ధీక రించుకునే అవకాశం కల్పిస్తారు. గతంలో సాదా బైనామాల క్రమబద్ధీకరణ ఉచితంగా చేసేవారు. భూభారతి చట్టంలో మార్చిన నిబంధన ప్రకారం స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ ఫీజు కట్టాలి. హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారము 2020లో దరఖాస్తు చేసుకొని పెండింగులో ఉన్న దరఖాస్తులను మాత్రమే క్రమబద్ధీకరిస్తారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 13 సార్లు సాదా బైనామాల క్రమబద్ధీకరణ జరిగింది. 14వ సారీ జారీ చేసిన సాదా బైనమాల ప్రక్రియ నిలిచిపోయి కోర్టు తీర్పుతో మోక్షం కలగనుంది. ఇక దీని తర్వాత సాదాబై నామాల క్రమబద్ధీకరణకు అవకాశం ఉండదు. భూభారతి చట్టంలో స్పష్టంగా పొందుపరిచారు. 2020లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించిన తర్వాత తిరిగి సాదా బై నామాల దరఖాస్తులను తీసుకునే అవకాశం లేదు. ఒకవేళ క్రమబద్ధీకరించాలంటే చట్టాన్ని సవరించాల్సి ఉంది. కోర్టు నిర్ణయాన్ని రెవెన్యూ శాఖ అధికారులు స్వాగతిస్తున్నారు. ఎంతోకాలంగా రైతులు సమస్య పరిష్కారానికి ఎదురుచూస్తున్నందున కోర్టు తీర్పు రైతులకు ఎంతో ప్రయోజ నాన్ని కలిగిస్తుందని అన్నారు. కాగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోర్టు తీర్పు పట్ల హర్షం ప్రకటించారు. రైతుల కల సాకారం అవుతుందన్నారు. సాధ్యమైనంత తొందరలో సాదా బైనామాల సమస్య పరిష్కారానికి కృషి చేసేందుకు ప్రభుత్వము కంకణం కట్టుకుం దన్నారు. కోర్టు తీర్పుతో సమస్యకు మోక్షం కలిగిందన్నారు.

# అక్రమ నిర్మాణాలు...

### అడ్డగోలుగా అనుమతులు..
### పిర్యాదు చేసినా పట్టించుకోని వైనం......
### కోర్టు ఆదేశాలతో కదలిన మున్సిపాలిటి యంత్రాంగం

**భూపాలపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త:** భూపాలపల్లి పట్టణంలో మున్సిపాలిటి అధికారుల ఆగడాలు బయటపడుతున్నాయి. నిభందనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలకు అనుమతులను ఇస్తూ సొమ్ము చేసుకుంటు న్నట్లు తెలుస్తోంది. మున్సిపాలిటి అధికారులు నిభందనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారని, చట్టపరంగా చర్యలు తీసుకోవా లని పిర్యాదులు అందినా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ ఎటువంటి చర్యలు తీసుకోకపోవ టంతో ఎట్టకేలకు భూపాలపల్లి పట్టణంకు చెందిన తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్‌పికే సాగర్ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ను ఆశ్రయించారు. విచారణ చేపట్టి హైకోర్టు అక్రమంగా నిభందనలకు విరుద్ధం గా నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని, భవనంను సీజ్ చేయాల ని ఆదేశాలు జారీ చేసింది. దీంతో కదిలిన యంత్రాంగం దిద్దుబాటు చర్యలకు దిగింది.

### వివరాల్లోకి వెళితే....

భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో సర్వే నెంబర్ 317 బై సి, 317 బై బి, 317 బై 8 లో అక్రమంగా అనుమతులకు మించి భవన నిర్మాణాలు చేపడుతున్నారని గత ఏడాది జూలై 18న, గత నెల 11న భూపాలపల్లి మున్సిపల్ కమీషనర్, ఈనెల 12 న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌కు ఎస్‌పికే సాగర్ పిర్యాదు చేయటం జరిగింది. ఈ భవన నిర్మాణం అత్యంత ప్రమాదకరమని, రెసిడెన్షియల్ భవనంగా అనుమతి తీసుకొని కమర్షియల్‌గా నిర్మించి ఓ ప్రవేట్ ఆసుపత్రికి అద్దెకు ఇవ్వటం జరిగింది. భూపాలపల్లి ప్రాంతం పూర్తిగా బొగ్గు నిల్వలతో కూడి ఉండటంతో భవన నిర్మాణంను సెల్లార్ నిర్మించటం వలన కుంగిపోయే ప్రమాదం ఉందని, సమీపంలో ఓపెన్‌కాస్టు గని ఉన్నందున భవనం కూలిపోయి ప్రమాదం సంభవించే అవకాశం ఉందని పిర్యాదు చేశారు. అయినప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోనందున పిర్యాదుదారుడు హైకోర్టును



ఆశ్రయించారు. విచారణ చేపట్టిన కోర్టు సత్వరమే నిర్మాణ పనులను నిలిపి వేయటంతో పాటు భవనంను సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు పిర్యాదుదారుడు ఎస్‌పికే సాగర్ తెలిపారు. టౌన్ ప్లానింగ్ అధికారి అక్రమా లకు పాల్పడి నిభందనలకు విరుద్ధంగా భవన నిర్మాణంకు అనుమతులు ఇవ్వటం జరిగిందని, ఈ క్రమంలో తక్షణమే భవనంను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో హైకోర్టు దిక్కారం కింద మరో సారి కోర్టును ఆశ్రయించటం జరుగుతుందని వెల్లడించారు.

### అక్రమంగా అనుమతులు..

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో పలు నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు అడ్డగోలుగా అనుమతులు ఇస్తున్నట్లు తెలుస్తోంది. బొగ్గు నిల్వలు అపారంగా ఉన్న భూపాలపల్లి పట్టణంలో నిభందనల ప్రకారం అనుమతులు ఇవ్వాల్సి ఉండగా ప్రలోభాలకు లొంగి అడ్డగోలుగా అనుమతులను ఇష్టారాజ్యంగా ఇచ్చినట్లు ఈ భవన నిర్మాణంతో వెల్లడవుతోంది. ఇంకా ఇటువంటి అనుమతులు బయటపడే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

### కోర్టు ఆదేశాల మేరకు చర్యలు..

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో భవన నిర్మాణంకు ఇచ్చిన అనుమతి విషయంలో తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఇప్పటికే సదరు భవన నిర్మాణం చేపట్టిన యజమానికి నోటీస్ ఇవ్వటం జరిగిందని, సెల్లార్‌లో నిర్మాణాలను తొలగించిన అనంతరం భవనంను సీజ్ చేస్తామని వెల్లడించారు. ఈ భవనంకు గతంలో అనుమతి ఇవ్వటం జరిగిందని, ఈ విషయంలో సమగ్ర విచారణ చేపట్టి నిభందనలకు విరుద్ధంగా అనుమతి ఇచ్చుటకు సహకరించిన వారిపై చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.

బిర్రు శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్

# తహసీల్దార్ ఇంట్లో ఏసీబీ సోదాలు....

### 5కోట్లకు పైగా ఆస్తులు ఉన్నట్లు అంచనా..




**హన్మకొండ బ్యూరో.ప్రభాతవార్త :** వరంగల్ జిల్లా ఫోర్ట్ వరంగల్ మండల తహసీల్దార్ బండి నాగేశ్వరరావుపై అవినీతి నిరోధక శాఖ దాడులు జరిపింది. ఆయన చట్టబద్ధ ఆదాయానికి మించి అక్రమ ఆస్తులు కలిగి ఉన్నట్టు బయట పడటంతో కేసు నమోదు అయింది. శుక్రవారం జరిగిన ఈ దాడుల్లో అధికారులు ఏడు చోట్ల దాడులు చేపట్టారు. ఇందులో ఆయన ఇల్లు, కుటుంబ సభ్యుల ఇళ్లు, ఆఫీస్ సహా పలు ప్రదేశాలు ఉన్నాయి. మొత్తం 5కోట్లకు పైగా ఆస్తులు ఉన్నట్లు అంచనా వేశారు. దర్యాప్తులో భాగంగా తహసీల్దార్ వద్ద భారీ ఆస్తులు వెలుగులోకి వచ్చాయి. రూ. 1.15 కోట్ల విలువైన ఇళ్ల ఆస్తులు, 17 ఎకరాల 10 గుంటల వ్యవసాయ భూములు రూ. 1.42 కోట్ల విలువతో, 70 తులాల బంగారు నగలు రూ. 23.84 లక్షలు, 1,791 గ్రాముల వెండి వస్తువులు రూ. 92 వేల రూపాయలు, వాహనాలు (కార్లు రెండు, బైక్ ఒకటి) రూ. 34.78 లక్షలు, 23 గడియారాలు రూ. 3.28 లక్షలు, గృహోప కరణాలు రూ. 16.43 లక్షల విలువ కలిగినట్లు గుర్తించారు. మొత్తం బయటపడిన ఆస్తుల విలువ రూ. 5.02 కోట్లకు చేరుకుంది. అదనపు ఆస్తులపై కూడా అధికారులు పరిశీలన కొనసాగిస్తున్నారు. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రభుత్వ అంచనాల కంటే మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం బండి నాగేశ్వర రావును అరెస్ట్ చేసి ఎస్ పి ఈ, ఏసీబీ ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరు పరచనున్నారు. అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం కోరితే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు కాల్ చేయాలని సూచించారు. అదేవిధంగా వాట్సాప్ 9440464106, ఫేస్‌బుక్ (తెలంగాణాఏసీబీ), ట్విట్టర్ (తెలంగాణా ఏసీబీ) ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు దారుల పేరు, వివరాలు రహస్యంగా ఉంచబడతాయని ఏసీబీ అధికారులు తెలిపారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి నది..

### మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసిన అధికారులు

**కాళేశ్వరం, ఆగష్టు 29, ప్రభాతవార్త :** మహారాష్ట్ర, తెలంగాణలోకురుస్తున్న వర్షాలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి, ప్రాణహిత నదులు ఉరకలేస్తున్నాయి. మొదటి ప్రమాద హెచ్చరికను సీడబ్ల్యూసీ అధికారులు జారీ చేశారు. కాళేశ్వరంలో ఉభయ నదులు పుష్కర ఘాట్ల మెట్లను తాకుతూ 12.350 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తోంది. మేడిగడ్డ( లక్షీ ్మ) బ్యారేజ్ కి భారీగా వరద నీరు పోటేత్తుతుంది. భారీగా వరదనీరు చేరి 9,89,620 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో తరలి రాగా మొత్తం 85 గేట్లు ఎత్తి అదేస్థాయిలో వరద నీటిని ఔట్ ఫ్లోను దిగువకు ఇంజనీరింగ్ అధికారులు విడుదల చేస్తున్నారు. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి ఉధృతి తీవ్రంగా ఉండడంతో ప్రజలు, భక్తులు ఎవరు కూడా నదిలోకి దిగకూడదని హెచ్చరికలను అధికారులు జారీ చేశారు.





# నకిలీ పాస్‌పుస్తకాలతో బ్యాంకులకు టోకరా

**-నకిలీ పాస్‌పుస్తకాల తయారి ముఠా అరెస్ట్**

**-డిఎస్పి తిరుపతిరావు**



మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

జిల్లాలోని కురవి మండలంలో నకిలీ పాస్‌పుస్తకాలతో బ్యాంకులకు టోకరా పెట్టిన ముఠాను అరెస్ట్ చేసినట్లు మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు తెలిపారు. శుక్రవారం కురవి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డిఎస్పి వివరాలు తెలిపారు. లోన్‌ల కోసం బ్యాంకులకు వెళితే కనీసం పట్టించుకోకుండా సవాలక్ష కొర్రీలు పెట్టడంతో విసిగిపోయిన వారు డబ్బు ఖర్చు అయినా లోన్ ఇప్పించే వారుంటే బాగుండు అనుకునే క్రమంలో మండలంలోని మచ్యాతండాకు చెందిన మూడ్ బాలాజీ, అమనగల్ శివారు కన్నతండాకు చెందిన బానోత్ హరికిషన్, జాఫర్‌గడ్ మండలం ఓట్లాపురంకు చెందిన బానోత్ వర్జస్‌లు మరికొందరి సహకారంతో నకిలీ పాస్‌బుక్‌ల దందాకు తెరతీశారన్నారు. వీరు మండంలోని కొంతమంది రైతులను మభ్యపెట్టి ఎక్కువ మొత్తంలో లోన్ ఇప్పిస్తామని చెప్పి ఒక్కో పాస్‌బుక్‌కి రూ.10వేలు వసూలు చేసి నకిలీ పాస్‌బుక్‌లు తయారుచేశారు. వాటితో కురవి మండలకేంద్రంలోని యూనియన్ బ్యాంక్‌లో ఒకరికి, డోర్నకల్ యూనియన్ భ్యాంక్‌లో ఆరుగురికి, మహబూబాబాద్ యూనియన్ బ్యాంకులో ఒకరికి, కెనరా బ్యాంక్‌లో ముగ్గురికి ఇలా మొత్తం రూ.16.90లక్షల విలువైన లోన్‌ను ఇప్పించారు. ఇలా మరికొంతమందికి లోన్‌లు ఇప్పించాలనే ఆలోచనతో కొంతమందికి నకిలీ పాస్‌పుస్తకాలు తయారుచేసి వాటికి 1బి, ఈసిలు తయారుచేస్తున్న క్రమంలో వారిని పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. వీరిని అరెస్ట్ చేయకపోతే సుమారు కోటి వరకు బ్యాంకు రుణాలు ఇచ్చే వారని డిఎస్పి తెలిపారు. ఈ ముఠాలో మరికొందరు పరారీలో ఉన్నారని, ఏఏ బ్యాంకుల నుండి ఎంతెంత రుణాలు తీసుకున్నారో విచారణ జరుపుతామన్నారు. ఈ అక్రమ వ్యవహారంలో ఎవరేవరు లోన్ తీసుకున్నారో వారిని కూడా అరెస్ట్ చేస్తామన్నారు. నకిలీ ముఠా నుండి 23పాస్‌పుస్తకాలు, ఒక లాప్‌టాప్, ఒక కంప్యూటర్, రెండు ప్రింటర్లు, మూడు సెల్‌ఫోన్‌లు సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్సై సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## సింగరేణి పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం

భూపాలపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త



క్రీడా దినోత్సవం, తెలుగు బాషా దినోత్సవంను పురస్కరించుకొని పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో మేజర్ ద్యాన్‌చంద్, గిడుగు రామమూర్తి జన్మదినంను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంకు హెచ్‌ఎం ఝాన్సి రాణి అద్యక్షతన జరగగా మేజర్ ద్యాన్‌చంద్ క్రీడా స్ఫూర్తిని తెలియజేస్తూ హాకీలో అత్యుత్తమ సేవలను అందించి ఒలంపిక్స్‌లో బంగారు పతకాలను సాధించి ప్రపంచ వ్యాప్తంగా భారత దేశ కీర్తిని చాటారని కొనియాడారు. అదే విధంగా గిడుగు వెంకటరామమూర్తి చేసిన సేవలను వివరించారు.

## కళ్యాణలక్ష్మి,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

బయ్యారం,ఆగస్టు29,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని రైతువేధికలో తహశీల్దారు నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై 13కళ్యాణ లక్ష్మి చెక్కులను, 33సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు సుమారు 2కోట్ల 22లక్షల 25వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశామన్నారు. అనంతరం మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు ప్రబలకుండా అన్ని గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, యూరియా సరఫరాలో కేంద్రప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతుందని అన్నారు. ఎంపిడివో విజయలక్ష్మి, మూల మధుకర్‌రెడ్డి, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్‌నాయక్, వెంకటపతి, సుధాకర్‌రెడ్డి, రాకేష్, నర్సయ్య, నాగరాజు, గణేష్, సురేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**-సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి**

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు29,ప్రభాతవార్త:



గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి సూచించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు, డిఎస్పి తిరుపతిరావు సూచనల మేరకు శుక్రవారం గణేష్ మండపాల ఉత్సవ నిర్వహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ మండపాల ఏర్పాటు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూసుకోవాలని, అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, తక్కువ శబ్ధకాలుష్యంతో స్పీకర్లు వాడాలన్నారు. సుప్రింకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని, మద్యం సేవించడం, పేకాట, లక్కిడ్రాలు, అసభ్యకర నృత్యాలు, ఇతర మతాలను కించపరిచే ప్రసంగాలు, పాటలు, మండపాల్లో, ఊరేగింపులో డీజే వాడకం పూర్తిగా నిషేదం అన్నారు. మండపాల్లో వాలంటీర్లు అందు బాటులో ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీసుల తనిఖీల కోసం పాయింట్ పుస్తకం తప్పనిసరిగా ఉంచుకోవాలని, ప్రతిరోజు అధికారులు పరిశీలించి అందులో సంతకం చేస్తారన్నారు. అదేవిధంగా కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాల నియంత్రనకై పోలీసులకు సహకరించాలని, నిర్వహకులు భక్తిశ్రద్ధలతో పాటు నిబంధనలు పాటించి గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని సిఐ మహేందర్‌రెడ్డి తెలిపారు.

## వార్షిక క్రీడలను ప్రారంభించిన సింగరేణి జీఎం

భూపాలపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో వార్షిక క్రీడలను శుక్రవారం సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేజర్ ద్యాన్‌చంద్ చిత్ర పటానికి పూలమాల వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటుజిఎం కవీంద్ర, పర్సనల్ మేనేజర్ మారుతి, పర్సనల్ మేనేజర్ శ్రావన్‌కుమార్, సీఎంఓఐ అద్యక్షులు నజీర్, గుర్తింపు, ప్రాతినిద్య సంఘాల నాయకులు మోటపలుకుల రమేష్, మధుకర్‌రెడ్డి, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, కో ఆర్డినేటర్ పాక దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

తరిగొప్పుల, ఆగస్టు 29 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండల పరిధిలోని బొంతగట్టు నాగారం గ్రామానికి చెందిన సుంకరి ఐలయ్య ఇటీవల అకాల మరణం చెందాడు. డిసిసి జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశానుసారం మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి, గ్రామ అధ్యక్షుడు ఏదునూరి నర్సింహులు ఆధ్వర్యంలో మండల యువనాయకుడు బైకని బాలరాజు యాదవ్ శుక్రవారం భాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి దశదినకర్మ కార్యక్రమానికి 50కిలోల బియ్యం అందజేశారు. నిస్వార్థంగా ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న బాలరాజుయాదవ్‌ని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు చిలివేరు సంపత్, బృంగి శివకుమార్, పోషిరెడ్డి, కత్తుల సాయిరెడ్డి, మాదాసు బిక్ష పతి, ఇంద్రారెడ్డి, యాదయ్య, మహేందర్‌రెడ్డి, యాకుబ్ పాషా, కొయ్యడ రాజు, మైకేల్, పాకాల బాలయ్య, ప్రకాశం, అల్పతి, కావటి సుధాకర్, ఇరుమళ్ళ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## కోడూరు శివకుమార్‌గౌడ్ ఆర్థికసాయం అందజేత

బచ్చన్నపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త :



అనారోగ్యంతో బాధప డుతున్న బాధితురాలుకు వైద్య ఖర్చులకు కోడూరు శివకుమార్ గౌడ్ ఆర్థిక సహాయం అందించారు. బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన కర్రె సిద్ధవ్వ అనారోగ్యంతో సిద్దిపేట ప్రైవేట్ ఆస్పత్రిలో చేరగా కోడూరు శివకుమార్ గౌడ్ విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి నేనున్నానని మనో ధైర్యం చెప్పి వైద్య ఖర్చులకు గాను రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. మెరుగైన వైద్యంకోసం హైదరాబాదులోని నీలిమ ఆస్పత్రిలో వైద్యం అందించేందుకు సహకరిస్తానని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. కార్యక్రమంలో బడకోల్ శ్రీనివాసరెడ్డి, సంజీవరెడ్డి, ఇటికాల అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కేటికే 6వ గనిలో ఐఎన్‌టియుసి బాయిబాట

భూపాలపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త

సింగరేణి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకోవటంతో పాటు పరిష్కరించటం కోసం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గనిలో ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బేతెల్లి మధుకర్‌రెడ్డి ఆద్వర్యంలో శుక్రవారం బాయిబాట కార్యక్రమంను నిర్వహించారు. కేంద్ర కమిటీ సెక్రటరీ జనరల్ బి జనక్‌ప్రసాద్ ఆదేశాల మేరకు నిర్వహించిన బాయిబాట కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు జోగ బుచ్చయ్య, రఘుపతిరెడ్డి, పసునూటి రాజేందర్, బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బి మదుకర్‌రెడ్డి, స్ట్రక్చర్ కమిటీ మెంబర్స్ షేక్ హుస్సేన్, బొడ్డు అశోక్, రమేష్, బ్రాంచీ సెక్రటరీ రవికిరణ్, చిరుత లక్ష్మినారాయణ పాల్గొన్నారు.



# కాటారం వార్త

# క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

**జిల్లా అథ్లెటిక్ చైర్మన్**

**పంతకాని సమ్మయ్య**

**కాటారంలో ఘనంగా**

**జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు**

కాటారం, ఆగస్టు 29, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలోనీ స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంకీ ముఖ్య అతిధి గా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ చైర్మన్ పంతకాని సమ్మయ్య హాజరై మాట్లాడారు. ముందుగా విద్యార్థినీ, విద్యార్థులకు జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపారు. పిల్లలు చిన్న వయసులోనే ఎదో ఒక క్రీడా జాతీయ స్థాయి లేక అంతర్జాతీయ స్థాయిలో లక్ష్యం పెట్టుకోని దానికి తగ్గట్టుగా కష్టపడి లక్ష్యం చేరుకుంటే మీకు, మీ తల్లితండ్రులకు రాష్టానికి, దేశానికి పేరు ప్రతిష్టలు వస్తాయి అని అన్నారు. అలాగే క్రీడాలతో ఆరోగ్యం శారీరక దృఢత్వం మెరుగు పడుతాయన్నారు. అనంతరం శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారుల సమక్షంలో కేక్ కట్ చేసి, విద్యార్థులకు డాక్టర్ బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అరటి పండ్లు పంపిణి చేసారు. రాష్ట్ర స్థాయిలో క్రీడలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆదర్శ విద్య సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, డాక్టర్ బండి శ్రీనివాస్, డోంగిరి చంద్రయ్య, ఆత్మకూరి కుమార్ యాదవ్, మారుపాక రాజేంద్ర ప్రసాద్, పంతకాని మల్లికార్జున్, మద్ది సంపత్, నాగరాజు, కోచ్ లక్ష్మణ్, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్**

కాటారం, ఆగస్టు 29, ప్రభాతవార్త



కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్ సందర్శించారు. సీజనల్ వ్యాధులపై వైద్యులు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గల ల్యాబ్, ఫార్మసిని పరిశీలించారు. పేషంట్లను ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వారితో పాటు జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సందీప్, స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మోనిక, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్ పుష్ప, సాగర్, ఫార్మసిస్ట్ రసియా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నానో యూరియా పై రైతులకు అవగాహన

కాటారం, ఆగస్టు 29, ప్రభాతవార్త



క్రాంతి కుమార్ ఫర్టిలైజర్ గారేపల్లిలో మహాదేవపూర్ ఏడిఏ కె. శ్రీపాల్ "నానో " యూరియపై రైతులకు అవగహన కల్పించారు. ఈసందర్భంగా "నానో యురియ ఉపయోగాలు తెలుసుకున్న రైతులు అనుముల రాజబాబు 10ఖి లీటర్ల" నానో ఖియూరియ కొనుగోలు చేయడం జరిగినదన్నారు.అదేవిధంగా ఖిపిఏసిఎస్ ఖి గారే పల్లి నందు ఏడిఏ తో పాటు కాటారం మండల వ్యవసాయ అధికారిని పూర్ణిమ, ఏఈఓ రాజన్నలు యూరియ నిల్వలతో పాటు ఇతర ఫర్టిలైజర్స్ రికార్డులను తనిఖీ చేశారు. ఇతర ప్రైవేటు ఎరువుల దుకాణాలను కూడా తనిఖీ చేసి తగు సూచనలు ఇచ్చారు. కార్యమంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీ సీఈఓ ఎడ్ల సతీష్, సిబ్బంది, ప్రైవేటు డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## మునిగిన మూడెకరాల పత్తి పంట

**నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని వేడుకోలు**

కాళేశ్వరం, ఆగస్టు 29, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం ముద్దులపల్లి గ్రామపంచాయతీకి చెందిన పూతల కిరణ్ అనే రైతు నాగపల్లి శివారులో మూడు ఎకరాల చేనులో పత్తి పంట సాగుచేశాడు. ఎకరానికి రూ.30వేల చొప్పున రూ. 90,000వేల పెట్టుబడి పెట్టాడు. గత ప్రభుత్వం అన్నారం బ్యాక్ వాటర్ వల్ల పంట నష్ట పోయిన రైతులను పట్టించుకోలేదు. నష్టపరిహారం కూడా చెల్లించలేదు. ఈ ప్రభుత్వం అయినా నష్టపోయిన పంటకు ఎకరానికి రూ.40,000 నష్టపరిహారం చెల్లించి రైతుకు భరోసా కల్పించాలని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

కాటారం, ఆగస్టు 29, ప్రభాతవార్త




జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సీఎం కప్ లో గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారులు హ్యాండ్ బాల్ లో ఎం చంటి, బి దేవేందర్, వాలీబాల్ లో ఎస్.చరణ్ ముగ్గురు క్రీడాకారులను మెమంటోతో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ సన్మానించారు. కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ లు పడాల అశోక్ కుమార్, ఎల్. విజయలక్ష్మి, డిఇఓ గిరిజన గురుకుల కళాశాల బాలురు కాటారం, భూపాలపల్లి డీసీఓ, ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్, పీడీ మహేందర్, పీఈటీ శ్రీనివాస్, కోచ్ వెంకటేష్ పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

**కుటుంబ సంక్షేమం, సౌభాగ్యం**

**కోసమే కుంకుమ పూజ**

**ప్రత్యేక అన్నదానం నిర్వహించిన**

**బొమ్మ దీపికసంతోష్ దంపతులు**

కాటారం, ఆగస్టు 29, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని మంథని రోడ్డు కాలనీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని వద్ద శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి పురోహితులు నిఖిల్ ఆధ్వర్యంలో వేద మంత్రోత్సరణలతో కుంకుమపూజ కార్యక్రమాన్ని కాలనీ మహిళలు ఘనంగా నిర్వహించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, కుటుంబ సంక్షేమం కోసం, మహిళల సౌభాగ్యం కోసం కుంకుమ పూజ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పలువురు తెలిపారు. పూజా కార్యక్రమం అనంతరం బొమ్మ దీపిక సంతోష్ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించగా పలువురు భక్తులు పాల్గొని అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కొనసాగించారు. మంథని రోడ్డు కాలనీ మహిళలు, గణపతి భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## సుఖశాంతులతో ప్రజలంతా పరిఢవిల్లాలి

**గణపతి వద్ద మహిళల ప్రత్యేక కుంకుమ పూజలు**

కాళేశ్వరం, ఆగస్టు 29, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల మిత్ర గణపతి ఉత్సవ మండలి, కిట్టి పార్టీ మహిళా గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కుంకుమార్చన కార్యక్రమాలను మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుని వద్ద పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, కుటుంబాలు సంక్షేమంగా ఉండి, మహిళల సౌభాగ్యాలు తులతూగాలని గణనాథున్ని వేడుకున్నారు. కార్యక్రమంలో మహిళలు, గణపతి భక్తులు, స్థానిక ప్రజలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యువత మాతృభాష పట్ల మక్కువ కలిగి ఉండాలి

భూపాలపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త

నేటి యువత మాతృభాషలో సంభాషణ ద్వారా అమ్మ భాషకు గౌరవాన్ని, ఆటల ద్వారా శారీరక దృఢత్వాన్ని పెంపొందించవలసిన అవసరం ఉందని భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రమణారావు ఆకాంక్షించారు. కళాశాలలో నేడు "గిడుగు వెంకట రామ్మూర్తి" జయంతిని ఉద్దేశించి "మాతృభాషా దినోత్సవం" , "మేజర్ ధ్యాన్ చంద్" జయంతిని ఉద్దేశించి "జాతీయ క్రీడా దినోత్సవం" తెలుగు శాఖ మరియు క్రీడా శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన సమావేశమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రిన్సిపాల్ విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగిస్తూ మాతృభాష గొప్పదనాన్ని, మాతృభాష అభివృద్ధికి తోడ్పడిన మహనీయుల సేవలను కొనియాడారు. జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు విద్యతో పాటు సహ పాఠ్యాంశమైన క్రీడా లపై కూడా శ్రద్ధ కనపరచడం ద్వారా మానసిక, శారీరక ఉల్లాసానికి, దృఢత్వానికి తోడ్పడుతుందని, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని విద్యార్థులకు ఉద్బోధించారు. తెలుగు విభాగాధిపతి శ్రీమతి జి.చంద్రకళ క్రీడా విభాగం ఇంచార్జ్ డాక్టర్.ఆర్. కుమారస్వామి, ఎన్.రామచంద్రం, నెహ్రూ యువ కేంద్రం సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముందుగా గిడుగు వెంకట రామమూర్తి, మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాల అంకరణ చేసి, నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో కబడ్డీ, ఖో ఖో, పరుగు పందెం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. రుక్సాన మహమ్మద్, డాక్టర్. కవిత, డాక్టర్. కాత్య, డాక్టర్. హైమావతి, ఆర్. శ్రీధర్, టి. శ్రీధర్, ఏ. దేవేందర్, బి. శ్రీనివాస్, ఏ. వరలక్ష్మి, కే. శ్రీనివాస్,జె. హనుము, ఎన్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపొందుతుంది

## -బాలాజీ టెక్నోస్కూల్‌లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

నర్సంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త

క్రీడలతో శారీరక దారుఢ్యంంతో పాటు స్నేహ, ఐక్యమత్యం విద్యార్థుల్లో మెరుగు పడుతుందని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ పి.రాజేంద్రప్రసాద్ అన్నారు. పట్టణంలోని లక్నేపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్లోలో ఎన్‌సిసి పదవ బెటాలియన్ సూచనల మేరకు ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ ఎం.డి రియాజుద్దీన్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ పాల్గొని హాజరైన ఎన్‌సిసి క్యాడెట్లు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రతి సంవత్సరం ఆగస్టు 29 ని భారతదేశం జాతీయ




క్రీడా దినోత్సవం గా జరుపుకుంటుందని, ఈరోజు అన్ని కాలాలలోనూ గొప్ప ఫీల్డ్ ఆటగాడిగా విస్తృతంగా పరిగణించబడే దిగ్గజ మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని సూచిస్తుందని, ఈ సంవత్సరం క్రీడా వేడుకలకు ఫిట్ ఇండియా మిషన్ నాయకత్వం వహిస్తుందని, ప్రతి సంవత్సరం "ఖేల్ కే మైదాన్ మై" అనే థీమ్ తో దేశవ్యాప్తంగా క్రీడలను నిర్వహిస్తారని తెలిపారు. మేజర్ ధ్యాన్ చంద్ 1929 నుండి 1936 వరకు ఒలంపిక్స్ లో భారతదేశ ఆధిపత్యం చెలాయించేలా కృషి చేశాడని వీరి నాయకత్వంలో భారత్ 1948లో హాకీ క్రీడలో స్వర్ణం సాధించిందని తెలిపారు. దేశంలో క్రీడా కార్యకలాపాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జాతీయ క్రీడా దినోత్సవాన్ని తొలిసారిగా 2012లో జరుపుకున్నారని తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం నాడు రాష్ట్రపతి "మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న" క్రీడా పురస్కారాన్ని క్రీడాకారులకు అందజేస్తారని వివరించారు. అనంతరం విద్యార్థులకు, ఎన్.సి.సి క్యాడేట్లకు క్రీడా పోటీలను నిర్వహించారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు భవాని చంద్ ,రవీందర్ రెడ్డి, పార్వతి ,వినోద్ ,గోపి, సతీష్, అరుంధతి, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## పోచమ్మ ఆలయంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

నర్సంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త

పట్టణంలోని పోచమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజా కార్యక్రమం, మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పోచమ్మ ఆలయంలోని వినాయక కమిటీ సభ్యులు స్థానిక మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయకుడి పూజ కార్యక్రమానికి ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, డాక్టర్ గోపాల్, డాక్టర్ శీలం సత్యనారాయణ, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, కడారి కుమారస్వామి, ఎల్ల స్వామి, బిక్షపతి, శి కృష్ణ స్థానిక వ్యాపారులు బండి సుధాకర్, శ్రీనివాస్,కోడమ్ సారంగం, నాగిశెట్టి ప్రవీణ్ తదితరులు స్థానికులు కుటుంబ సభ్యులతో పూజ కార్యక్రమంలో పాలుగోన్నారు. పూజ అనంతరం స్వామి వారి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాలాజీ టెక్నో స్కూల్లో ఘనంగా మాతృభాష దినోత్సవం

నర్సంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త



నర్సంపేట మండలం లక్నపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్ లో గిడుగు వేంకట రామమూర్తి పంతులు గారి జన్మదినాన్ని పురస్కరించుకొని మాతృభాష దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాష మాధుర్యాన్ని తెలిపేందుకు వీలుగా పద్య రచన, కావ్యరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ పి .రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ఆంధ్రదేశంలో వ్యవహారిక భాషోద్యమానికి మూలపు రుషుడైన గిడుగు వెంకట రామమూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు, బహుభాషావేత్త, చరిత్రకారుడు ,సంఘసంస్కర్త అయిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు 1863 ఆగస్టు 29 శ్రీకాకుళం జిల్లాలో పర్వతాల పేట గ్రామంలో జన్మించారు.తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చి నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్ని, వీలును తెలియజెప్పిన మహనీయుడని ,అచ్చ తెలుగు చిచ్చర పిడుగు గిడుగు అని, పండితులకే పరిమితమైన సాహిత్య సృష్టి సృజనాత్మక శక్తి ఉన్న ప్రతి ఒక్కరికి వీలైందని, అందుకే గిడుగు రామమూర్తి జయంతి ఆగస్టు 29 ని తెలుగు భాష దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రియాజుద్దీన్, రమేష్ , రవీందర్ ,గణేష్, భాగ్యలక్ష్మి ్ర, నరేష్ ,విశాల, రంజిత్, విజయరాణి, రవీందర్ రెడ్డి, భవాని చంద్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు బాషా దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త



తెలుగు బాషా దినోత్సవ వేడుకలు మండలంలో ని పాపయ్య పేట పాఠశాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడు కలను పురస్కరించు కొని పాఠశా ల ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తెలుగు బాషా గొప్పతనాన్ని ఔనత్యాన్ని మరిచిపోవద్దన్నారు. ముందుగా తెలుగు నేర్చుకోవడం వల్ల ఇతర బాషలు సులువుగా అర్ధం అవుతాయన్నారు. అన్ని బాషల్లో తెలుగు బాషా గొప్పతనం ఎంతో ఉందన్నారు. బాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమారస్వామి, సునిత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు సౌకర్యంతో మహిళలల్లో ఆర్ధిక ఎదుగుదల

చెన్నారావుపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు సర్వీసులతో మహిళల్లో ఆర్ధిక అభివృద్ధి జరుగుతుందని నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ హరీష్‌రెడ్డి, చెన్నారావుపేట మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్‌లు అన్నారు. నర్సంపేట ఆర్టీసీ డిపో నుండి సూరిపల్లి, లింగగిరి గ్రామాల మీదుగా నెక్కొండకు నడిచే బస్సు సర్వీసును లింగగిరి క్రాస్‌రోడ్డు వద్ద శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. నాటి నుండి నేటి వరకు లక్షలాది మహిళలు ఉచితంగా బస్సు సర్వీసులు వినియోగించుకుంటు ఆర్ధిక ప్రగతి చెందుతున్నారన్నారు. దీనికి అనుగుణంగానే గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఆయా మార్గాలలో బస్సు సర్వీసులను క్రమేణా పెరిగాయన్నారు. ముఖ్యంగా నర్సంపేట డిపో పరిధిలో అన్ని మార్గాల్లో బస్సు సర్వీసులు నడుస్తున్నందున ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్, మాజీ అద్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, రమేష్, శ్రీను, తిరుమల్‌లాల్, పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, ఈర్యనాయక్, ప్రచార కార్యదర్శి చరణ్‌కుమార్, భద్రు, హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతం కుమార్, బొంత శ్రీను, మాజీ సర్పంచ్‌లు భాస్కర్, గణేష్, చీకటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణ సంఘాలకు ప్రభుత్వం నిధులు కేటాయించాలి

చెన్నారావుపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త

నాయిబ్రాహ్మణ సహకార సంఘాలకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి జిల్లా ఇంచార్జి ఎడ్ల మురళి అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో నాయిబ్రాహ్మణ సంఘం సమావేశం మండల కన్వీనర్ ఎడ్ల మల్లయ్య అధ్యక్షతన అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నాయిబ్రాహ్మణ సహకార సంఘాలు 15 మంది సభ్యులతో ఏర్పాటయ్యాయన్నారు. రిజిస్ట్రేషన్ కోసం ఎన్నో డబ్బులు ఖర్చుయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామన్నారు. సోసైటిలకు అప్పటి ప్రభుత్వం హామీలు ఇచ్చి నిధులు కేటాయించలేదన్నారు. ఎంతో మంది నాయిబ్రాహ్మణులు కులవృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్నారన్నారు. వీరికి సహకార సంఘాలు ఎంతో తోట్పాటును అందిస్తాయనే ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నాయిబ్రాహ్మణుల సంక్షేమానికి దృష్టిలో ఉంచుకొని నాయిబ్రాహ్మణ సహకార సంఘాలకు పెండింగ్‌లో ఉన్న నిధులు విడుదల చేసి ఆదుకోవాలన్నారు. మండల అధ్యక్షులు సమ్మెట బిక్షపతి, ప్రధాన కార్యదర్శి సూత్రపు సుధాకర్, పాల్గొన్నారు.

## ఆర్టీసీ నర్సంపేట డిపో సీఐగా రాజశేఖర్

### -మొక్కను అందించిన బీసీ ఉద్యోగులు

నర్సంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త



ఇటీవల ఆర్టీసీ నర్సంపేట డిపో సహాయ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన కె.రాజశేఖర్‌కు శుక్రవారం నర్సంపేట డిపోకు చెందిన బీసీ సంక్షేమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాద్ లో బస్సు భవన్ లో గత కొంత కాలంగా పని చేస్తున్న కె. రాజశేఖర్ ఇటీవల బదిలీపై ఆర్టీసీ నర్సంపేట డిపోకి వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్ వరంగల్ 1 డిపోకి బదిలీపై వెళ్లారు. కాగా డిపోకు చెందిన బీసీ ఉద్యోగులు రాజశేఖర్‌కు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డిపోకు చెందిన బీసీ ఉద్యోగులు ఉద్యోగరీత్యా ఎదుర్కొంటున్న సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని మరియు ప్రోత్సాహం, సహకారం అందించాలని ఈ సందర్భంగా వారు రాజశేఖర్ ను కోరగా సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గొలనకొండ వేణు, ఏడీసీ మంచిగ మల్లికార్జున్, సముద్రాల రవీందర్, బొడిగె రాజు, ఆకుల వనిత, శ్రీరామోజు రవీంద్రచారీ, బూర ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలి

నల్లబెల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త

గత ప్రభుత్వం గౌడన్నలకు వైన్స్ షాపులలో 15 శాతం టెండర్ల అవకాశం ఇవ్వడాన్ని రెట్టింపు చేసేందుకు ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం 25 శాతం కేటాయిస్తామని డిక్లరేషన్ చేయడాన్ని వెంటనే అమలు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి మండల కార్యదర్శి చీకటి ప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీసీ సంఘాల ప్రత్యేక సమావేశంలో శుక్రవారం మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా వెంటనే బ్రాండి షాపు టెండర్లలో అమలు చేసి గౌడన్నలకు సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా గౌడన్నలకు 25 శాతం బ్రాండి షాపు టెండర్లలో అవకాశం కల్పించి హామీని నెరవేర్చుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ సామల దేవేందర్, కస్తూరి రవీందర్, కొలగాని రామారావు, పప్పు రేణుకుమార్, నరేష్‌గౌడ్, పైనాల వీరస్వామి, ముత్యాల రవికుమార్‌గౌడ్, కడియాల క్రాంతికుమార్, ఉప్పుల సంపత్, రాపర్తి సంపత్‌గౌడ్, జట్టి వేణుగోపాల్, గాదెం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాకి వరాల జల్లు.

**234 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు శంకుస్థాపన.**

**ధ్వంసమైన జాతీయ రహదారుల పునర్నిర్మాణానికి నిధులు మంజూరుకి ప్రణాళిక.**

**పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ.**

**ప్రతి మహిళా.. మహిళా సంఘాల్లో చేరాలన్న మంత్రి సీతక్క.**

**ప్రతి మహిళకు అన్నగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లాలో మంత్రి సీతక్క శుక్రవారం రోజున పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తూ, వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశిస్తూ, మేడారం మహా జాతర పనుల పర్యవేక్షణకి జిల్లాలో వడివడిగా ముందుకు కదిలారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా 234 లక్షల రూపాయలతో వివిధ రకాల పనులకు శంకుస్థాపనలు చేస్తూ, నిర్మాణం పూర్తి చేసుకున్న కొన్ని నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ చెక్ డ్యాముల నిర్మాణ పనులతో నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని తద్వారా పశువులకు మీరు లభ్యమవుతుందని అన్నారు. గ్రామాల్లోని మహిళలందరూ మహిళా సంఘాలలో చేరి ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దన్నగా నిలుస్తూ 60 సంవత్సరాలు దాటిన మహిళలు సైతం సంఘాలలో చేరడానికి అవకాశం కల్పించారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకున్న మహిళ గ్రూపుల అందరికీ ప్రభుత్వం వడ్డీ రుణాలను చెల్లించిందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చేసుకుంటున్న నిరుపేదలకు స్త్రీ శక్తి ద్వారా లక్ష రూపాయల రుణాలు ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. మహిళా సంఘాలలో సభ్యురాలు అయిన మహిళ ప్రమాదవశాత్తు మృతి చెందితే ఆమె కుటుంబానికి 2 లక్షల రూపాయల ఎక్స్రేషియా అంద జేస్తున్నదని, మహిళా సంఘాల సభ్యురాళ్లకు ప్రభుత్వం ప్రత్యేకంగా చీరలను పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. రాష్ట్రం లోని ప్రజా ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒక వైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను చేపడు తుందని వివరించారు. ఎక్కడ అభివృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం, రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం ముఖ్యమంత్రి ఆదేశాలతో జరుగుతున్నాయన్నారు. చేయూత పెన్షన్ల పంపిణీ పోస్టల్ ద్వారా చేయుటకు (ముఖ గుర్తింపు సాఫ్ట్వేర్) ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మొబైల్ యాప్ తీసుకరావడం జరిగిందని, మండలాలకు సంబంధించిన గ్రామ పంచాయితీ లలో పోస్టల్ ద్వారా చేయూత పింఛన్ల పంపిణీ జరుపుటకు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ల కి సాంసంగ్ కంపెనీ చరవాణిలను సీతక్క పంపిణీ చేశారు. పెన్షన్ దారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ పెన్షన్లను సకాలంలో పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. 100 రోజుల ఈజీఎస్ పనులు పూర్తిచేసిన కూలీలను ఈ సందర్భంగా మంత్రి శాలువతో సన్మానించారు.

# ఓటరు జాబితా తయారీ ప్రక్రియ వేగవంతం.

**సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ.**

**ఆగస్టు 30 లోపు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల పై అభ్యంతరాలు అందించాలి.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**




**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శుక్రవారం తన కార్యాలయంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను అప్ డేట్ చేయడం జరుగుతుందన్నారు. ములుగు జిల్లాలోని గ్రామ పంచాయతీల పరిధిలోని వార్డులలో ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న విడుదల చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30 లోపు తెలియజేయాలని, ఆగస్టు 31 లోపు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. ప్రతి మండలం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ఎంపీడీవో ఆగస్టు 28న తయారు చేశారని, వీటిపై అభ్యంతరాలను ఆగస్టు 30 లోపు ఎంపిడిఓ కార్యాలయంలో అందించాలన్నారు. సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల నుంచి యువ నాయకుడిగా ఎదిగిన రమేష్

**స్టూడెంట్ లీడర్ నుంచి బీజేపీ ప్రధాన కార్యదర్శి వరకు అంచెలంచెలుగా ఎదుగుతున్న యువ కిషోరం**

**రెండో సారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రమేష్**



**ములుగు, ఆగస్ట్ 28, ప్రభాతవార్త :** ములుగు పట్టణానికి చెందిన నగరపు రమేష్ రెండవసారి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విద్యార్థి నాయకుడి నుంచి ప్రజా నాయకుడిగా అంచె లంచెలుగా ఎదుగుతూ ప్రజాసేవలో నిమగ్నమవుతున్నాడు. విద్యార్థి దశలో విద్యార్థి నాయకుడిగా సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు ముందుకు వేస్తూ తెలంగాణ ఉద్యమంలో పోరాటయోధుడిగా నిలిచిన వ్యక్తి ప్రస్తుతం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా తన సేవలను విస్తృత పరుస్తున్నాడు. ములుగు జిల్లా ఏర్పాటు అయిన తొలి పార్టీ జిల్లా కమిటీ లో ప్రధాన కార్యదర్శిగా చేసిన ములుగు కు చెందిన నగరపు రమేష్ రెండోసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టాడు. పార్టీలకతీతంగా, పదవులకు అతీతంగా, అందరితో కలుపుగోలుతనం, ముక్కుసూటిగా మాట్లా డడం, సమస్యలపై పోరాటం చేయడం, ఇలా తన కర్తవ్య నిర్వహణలో ముందుకు వెళుతున్న రమేష్ కు సర్వత్ర అభినందనలు వెల్లు వెత్తుతున్నాయి. ఏబీవీపీ నాయకుని నుండి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగానగరపు రమేష్ విద్యార్థి దశలో ఏబీవీపీ నాయకుడిగా ఎంతో సేవలందించారు. ప్రస్తుతం ఏబీవీపీ నాయకుడి నుండి బిజెపిలో యువ నాయకుడిగా పెరిగి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమయ్యాడు. 200708లో ఏబీవీపీ మహర్షి కళాశాల కన్వీనర్ గా, 200809లో మండల కన్వీనర్ గా, 2010 నుంచి 14 వరకు ములుగు భాగ్ కన్వీనర్ గా పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో అందరితో కలిసి పోరాటంలో ముందుండి కొట్లాడారు. 2014లో తెలంగాణ ఆవిర్భావం జరిగిన తర్వాత బిజెపిలో యూత్ విభాగమైన బీజేవైఎం ములుగు మండల అధ్యక్షునిగా 2017లో పని చేశారు. ఆ తరువాత 2017లో బీజేవైఎం ములుగు నియోజకవర్గం కన్వీనర్ గా జిల్లా సాధన ఉద్యమంలో పాల్గొన్నారు. 2019లో ములుగు జిల్లా ఆవిర్భావం అయిన తర్వాత నూతన బిజెపి జిల్లా కమిటీలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఇటీవల ప్రకటించిన నూతన కమిటీలో సైతం రెండోసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. విద్యార్థి దశ నుంచి యువ నాయకుడిగా బిజెపిలో తన వంతు పాత్ర పోషిస్తున్న రమేష్ కు జిల్లా వ్యాప్తంగా పార్టీ నేతలు అభినందనలు తెలుపుతున్నారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతా నగరపు రమేష్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాననీ నగరపు రమేష్ తెలిపారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ మార్గదర్శకం మేరకు గరీబి హటావో అనే నినాదంతో ప్రజల కోసం ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు నాపై నమ్మకం ఉంచి ములుగు జిల్లా కమిటీలో ప్రధాన బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర నాయకత్వానికి, మాజీ రాజ్య సభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, తదితర సహచరులకు కృతజ్ఞతలు తెలిపారు.




# వరదకు జలగలంచ అతలాకుతలం.

**జలరక్కసి గుప్పిట్లో 163వ జాతీయ రహదారి.**

**కోతకు గురైన మండల తోగు**

**వరదకు జలగలంచ అతలాకుతలం.**

**గోదావరి వరద ఉధృతితో అంతర్రాష్ట్ర సరిహద్దు రహదారి మూసివేత**

**టేకులగూడెం వద్ద జాతీయ రహదారిని తాకిన గోదావరి ముంపు**

**ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేసిన పోలీసు యంత్రాంగం**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** గత రెండు రోజులుగా ములుగు జిల్లాల కురుస్తున్న వర్షాలకి జిల్లాలోని లో లెవల్ వంతెనలు, లోతట్టు ప్రాంతాల రహదారులు వరద ఉధృతికి ధ్వంసమై జిల్లాకి తీరని నష్టం మిగిల్చాయి. 163వ జాతీయ రహదారిపై ఉన్న మొండ్యల తోగు, జలగలంచ వాగుల ప్రవాహానికి జాతీయ రహదారిపై ప్రయాణం ప్రస్తుతానికి ప్రాణ సంకటంగా మారింది. రోడ్ల ధ్వంసంతో పాటు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వరి పంట జిల్లావ్యాప్తంగా సుమారు 1500 ఎకరాలకు పైగా వరద ముంపు కి గురైనట్టు సమాచారం. జిల్లా అధికార యంత్రాంగం ఇంకా ఈ అంశంపై అధికారిక ప్రకటన చేయలేదు. మంగపేట మండలం మొదలుకొని వెంకటాపూర్ మండలం వరకు మత్తడి పోస్తున్న చెరువుల నీటి ప్రవాహంతో వందల ఎకరాలలో ఇసుక మేటలు వేసి రైతుల పాలిట ఈ అకాల వర్షాలతో వచ్చిన వరదలు కోలుకోలేని నష్టం మిగిల్చాయని అన్నదాత ఆవేదన చెందుతున్నాడు. అంతర్రాష్ట్ర సరిహద్ద జాతీయ రహదారిని చుట్టుముట్టిన గోదారి.. అంతర్ జిల్లా సరిహద్దులకి జంక్షన్ గా ఉన్న వాజేడు మండలంలో లోతట్టు ప్రాంతాలను గోదావరి చుట్టుముట్టేసింది. జిల్లా పోలీస్ అధికార యంత్రాంగం ఆదేశాలతో స్థానిక పోలీస్ శాఖ గోదావరి ముంపుతో నీట మునిగిన రోడ్ల వద్ద ప్రమాద హెచ్చరిక సూచికలు ఏర్పాటుచేసి అనుక్షణం గస్తీ కాస్తున్నారు. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల వలన గోదావరిలోకి భారీగా నీరు చేరడంతో పలుచోట్ల జల దిగ్బంధనంలో చిక్కుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు టేకులగూడెం వద్ద జాతీయ రహదారిపైకి నీరు చేరడంతో అంత రాష్ట్రీయ రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చీకుపల్లి కాజ్ వే పైకి, గుమ్మడిదొడ్డి, వాజేడు మధ్యలో ఉన్న కొంగాల కాజ్ వే పైకి, బొమ్మనపల్లి, ఏడ్జర్లపల్లి వద్ద బ్రిడ్జి పైకి నీరు రావడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతోపాటు మండల కేంద్రం రావడానికి రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాలలో ఉన్న వారిని అధికారులు గుర్తించి ముందస్తుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మండలాధికారులు వరదపై సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు మండల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# నో ఎంట్రీ...

**జాతీయ రహదారి 163 పై గల టేకులగూడెం రహదారి తాత్కాలికంగా మూసివేత.**

**ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపిఎస్, ఏటూరునాగారం.**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, గోదావరి పర్యవాహక ప్రాంతానికి ఎగువన కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఏటూరునాగారం పోలీస్ సబ్ డివిజన్ గోదావరి నది పరివాహక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ లోతట్టు ప్రాంతాల ప్రజలను, జాతీయ రహదారిపై ప్రయాణం చేసే వాహనదారులను హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వాజెడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎగువ భాగం నుండి గోదావరి నదికి వరద ఉధృతి పెరిగినందున తెలంగాణ, చత్తీస్ ఘడ్ రాష్ట్రాలను అనుసంధానించే జాతీయ రహదారి 163 పై పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని టేకులగూడెం శివారులో రేగుమాగు వాగు పొంగి టేకులగూడెం వంతెన మీదుగా వరద నీరు ప్రవహిస్తున్నందున, వరద ఉధృతి తగ్గేవరకు ఈ వంతనపై ప్రయాణాలను నిషేధిస్తున్నామని, వంతెన ముఖ ద్వారం వద్ద బారికేడ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. అందుచేత సరిహద్దు గ్రామాల ప్రజలు ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ ప్రమాదకర ప్రాంతాలకు వెళ్ళవద్దని సూచించారు.

# అర్హతకు మించి వైద్యం చేయొద్దు

### ఆర్ఎంపీలకు డిఎంహెచ్ఓ గోపాల్ రావు హెచ్చరిక..



**ప్రభాతవార్త వాజేడు** అర్హతకు మించి వైద్యం చేయకూడదని మండలంలోని ఆర్ఎంపీలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు హెచ్చరించారు వాజేడు మండలంలోని ప్రగల్లపల్లి లో ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తున్న ఆర్ఎంపి ప్రథమ చికిత్స కేంద్రాలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఆయన ఆర్ఎంపీలను ఉద్దేశించి మాట్లాడుతూ అర్హతకు మించి వైద్యాన్ని చేయకూడదని, అధిక మోతాదుల ఆంటీబయాటిక్స్ మరియు స్టెరాయిడ్ లతో చికిత్స చేయకూడదని, అనవసర రక్తపరీక్షలతో ప్రజలను భయ భ్రాంతులకు గురి చేయకూడదని, రోగులకు ఇంజక్షన్లు మరియు ఐవీ ఫ్లూయిడ్స్ లాంటివి పెట్ట కూడదని ఆదేశించారు. జ్వరంతో బాధపడుతూ ప్రథమ చికిత్స కేంద్రాలకు వచ్చే రోగులకు అవసరమైన ప్రథమ చికిత్స నే చేయాలని తగ్గనిచో దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రిఫర్ చేయాలని తెలిపారు. జ్వరం వచ్చిన రోగుల వివరాలను సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారులకు మరియు సిబ్బందికి తెలియ జేయాలని అన్నారు. ప్రభుత్వ వైద్యుల సూచనల ప్రకారము చికిత్స ను ప్రజలకు అందించాలని లేని యెడల వారిపై క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం చర్య తీసుకుంటామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కీటక జనిత నియంత్రణ అధికారి డాక్టర్ చంద్రకాంత్, వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ మహేందర్, డాక్టర్ మధుకర్, డి.ఇ.ఓ. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో ఖాకీలు..

### ప్రజలకు అండగా వెంకటాపూర్ పోలీసులు
### భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు
### పోలీసులను అభినందించిన మండల ప్రజలు



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీగా ఉండే వెంకటాపూర్ పోలీసులు ప్రజాసేవలో ముందు కెళ్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ప్రధాన రహదారులు కోతకు గురైయ్యాయి. ఈ నేపద్యంలో రహదారి వెంట వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుతం గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు చర్యలో భాగంగా వెంకటాపురం ఎస్సై చల్ల రాజు ఆధ్వర్యంలో పోలీసులు రహదారికి మరమ్మత్తులు చేపట్టారు. మండలంలోని లక్ష్మీ మ్రదేవిపేట బూర్గుపేట గ్రామాల మధ్య గల ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమైన విషయం తెలిసిందే. దీంతో మండలంలోని నారాయణపూర్ గ్రామంలోని ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ వారి సహకారంతో శుక్రవారం ఎస్సై చల్ల రాజు తమ సిబ్బందితో కలిసి ధ్వంసమైన రహదారిపై ట్రాక్టర్ల ద్వారా మొరం పోయించి మరమ్మత్తులు చేపట్టారు. గత వారం రోజులుగా రాకపోకలు కొనసాగించడానికి ఇబ్బందులు పడ్డ వాహనదారులు, మండల ప్రజలు పోలీసులు చేపట్టిన సేవా కార్యక్రమాన్ని తెలుసుకొని ఎస్సై చల్ల రాజు తోపాటు పోలీసు సిబ్బందిలను అభినందించారు. తమ సేవలు మండల ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని కొనియాడారు.

# సమీపిస్తున్న మేడారం

*మేడారం ప్రభాతవార్త ఆగస్టు 29*



మేడారం మహజాతర సమీపిస్తుంది ,మహజాతర పనులపై అధికారులు దృష్టిపొట్టాలని సీతక్క ఆదేశించారు. మేడారాన్ని శుక్రవారం సందర్సించిన శిశు,పంచాయతీరాజ్ శాఖల మంత్రిసీతక్క అధికారులతో సమీక్షను నిర్వ హించారు. ఐటిడి ఏ కార్యాలయంలో ఆయాశాఖలతో మహజాతరకు చేపట్ట బోయె పనులను చర్చించారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్యం, రోడ్ల నిర్మాణం, కరెంట్ సరఫరా, గద్దెల వెడల్పు పనులు ముఖ్యమైనవన్నారు. గతంలో మాదిరిగా జాతర దగ్గరికి రాగానె పనులుచేపడతామని అంటె కుదరన్నారు. గతంలో కంటె ఈసారి చేపట్టెవి శాశ్వతపనులను పదె,పదె చెబుతున్నట్లు సీతక్క సూచించారు అంతెకాకుండా కలెక్టర్ దివాకర్ టి ఎస్ భుజాలపైనె ఈపనులు ఉన్నాయన్నారు.జాగ్రత్తగా పనులుచేయవలసి ఉంటుందన్నారు షమ్మక్క సారలమ్మలకు మొక్కులు,,మొదటగా సమ్మక్క సారలమ్మ దేవతలను దర్సించుకుని పూజలు చేశారు. దేవతల తీర్థ, ప్రసాదాలను మంత్రి, కలెక్టర్ ఎస్పి లకు పూజారులు షమర్పించారు. అనంతరం మార్కెట్ కమిటిచైర్ పర్సన్ రేగకళ్యాణి దేవతల దర్సనం చేసుకుని మొక్కులు సమర్పించారు. సమ్మక్క సారలమ్మలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ములుగు డి ఎస్పిరవిందర్ ఐటి డి ఏ పీ ఓ చిత్రమిశ్రా, పస్రా సి ఐ,తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, అదనపు ఎస్సై మధుకర్ ..కాంగ్రెసునాయకులు,ప్రజలువీనతులు,,!!!!!!!!!!!!స్తానికంగా నిలకొన్న సమస్యలపై కాంగ్రెసునాయకులు, ప్రజలు వీనతిపత్రాలను మంత్రికి సమర్పించారు. కుండపోతవర్షాలకు కొట్టుకుపోయిన రోడ్లు బాగుచేయించమని తెలిపారు. నీటమునిగి పంటలు నష్టపోయమని తెలిపారు. స్పందించిన సీతక్క తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి పరిహారం వచ్చేవిధంగా కృషిచేస్తానన్నారు. జిల్లాపార్టీ అద్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ చైర్మెన్ యవిచందర్, తాడ్వాయి మండలపార్టీ అద్యక్షులు బొల్లుదేవేందర్ బత్తినిరాజు, పులిసంపత్, మేడారం చైర్మెన్ అర్రెం లచ్చుపటేల్, పీరీల వెంకన్న, జాలపు అనంతరెడ్డి పాకసకంబయ్య, పాకరాజెందర్ తదితరులు.. మ్యాపుద్వార చేపట్టెపనులు వివరణ,,!!!!!!!!!!!! జాతరమ్యాపు ద్వార చేపట్టబోయె పనులను చెలపాలని అధికారులను కలెక్టర్ దివాకర్ టి ఎస్ ఆదేశించారు. సమీక్షలో మ్యాప్ ను ఓపెన్ చేశారు ధదీనిద్వార గద్దెలు, వాగు, ఆర్టీసి వైజంక్షన్, జంపన్నవాగునుంచి గద్దెలకు దూరం, చిలకలగుట్ట ఇవన్నింటిని సీనియర్ అదికారులు సమీక్షలొ వివరించారు. ఎప్పటికైన దీనినె ఎన్ రోల్ చేస్తారని, మాష్టర్ ప్లాన్ కూడదీనిద్వారనే ఇఉంటుందన్నారు.

# ఏటూరునాగారం వార్త

## పలు నిర్మాణ పనులకు శంకుస్థాపన

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండలంలోని జవహర్ నగర్ మోడల్ పాఠశాలలో శుక్రవారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ లతో కలిసి అంచనా విలువ రూ. 4.5 లక్షల నిధులతో కిచెన్ షెడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంచనా విలువ రూ.12 లక్షల నిధులతో అంగన్వాడి భవన నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. అనంతరం జాతీయ ఉపాధి హామీ పథకం పనుల జాతర2025 కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకంలో వివిధ పనులు లబ్ధిపొందిన వారు పనులు పూర్తి చేసిన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి: గణపాక సుధాకర్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ములుగు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి,గణపాక సుధాకర్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం మీడియా సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ గత నాలుగు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తున్నాయి, ఈ నేపథ్యంలో ఎవరైనా అత్యవసరం ఉంటే బయటకు వెళ్లాలని, వర్షాలు కురిసే సమయంలో యువకులు బయటికి వెళ్తే జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మరీ ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. జిల్లా ప్రజలుఅందరు ముఖ్యంగా గణేష్ మండపాల దగ్గర జాగ్రత్త గా ఉండాలని, విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు ఉన్నందున సంబంధిత అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

**ప్రభాతవార్త ఏటూరు నాగారం ఆగస్టు 29:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో శుక్రవారం కళాశాల ఆంటీ డ్రగ్ సెల్ ఆధ్వర్యంలో ఆంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాంటీ నార్కోటిక్ డిఎస్పి శ్రీ రమేష్ కుమార్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు



ఎవరు మాదకద్రవ్యాల వైపు వెళ్లకూడదని, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని సూచించారు. అనంతరం నార్కోటిక్ సి.ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడకం, అమ్మకం మరియు వారికి ఆశ్రయం ఇవ్వడం కూడా నేరమని వాటికి సంబంధించిన చట్టాలను, కేసులను గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.బి రేణుక, కళాశాల ఆంటీ డ్రగ్సెల్ బాధ్యులు సిహెచ్ వెంకటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ . డా డి నవీన్, ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ డా. జ్యోతి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, సంపత్, రమేష్, జీవ వేణి, భాస్కర్, శేఖర్, భారతి, భావన, శ్రీకాంత్ తదితర అధ్యాపకులు అధ్యాపకేతరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చత్తీస్ ఘడ్ టు తెలంగాణ భారీగా గంజాయి రవాణా..

### పెద్ద ఎత్తున గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు?

**ప్రభాతవార్త వాజేడు** చత్తీస్ ఘడ్ నుండి తెలంగాణకు భారీ ఎత్తున గంజాయి సరఫరా అవుతున్నట్లు విశ్వసనీయ వర్గాల నుండి సమాచారం వస్తుంది. అందులో భాగంగానే శుక్రవారం వాజేడు మండలం లోని జాతీయ రహదారిపై పోలీసులు భారీ ఎత్తున గంజాయిని స్వాదీనం చేసుకున్నట్లు సమాచారం వస్తుంది. తెలంగాణలో నిషేధిత గంజాయి మత్తు పదార్థం చత్తీస్ ఘడ్ రాష్ట్రం నుండి కొంతమంది డబ్బు సంపాదించాలని ఆశతో యువతను లక్ష్యంగా చేసుకొని భారీగా గంజాయిను సరఫరా చేస్తున్నారు. మత్తుకు బానిసైనా యువత గంజాయి కోసం అడ్డదారులు తొక్కుతూ తెలంగాణ సరిహద్దు గుండా చత్తీస్ ఘడ్ రాష్ట్రం నుండి గంజాయిని కొని తెచ్చుకొని తాము వాడడమే కాకుండా డబ్బుల కోసం విద్యార్థులకు, యువతకు అమ్ముతున్నారని తెలుస్తుంది. దీనిపై దృష్టి సారించిన పోలీసులు శుక్రవారం పక్క సమాచారంతో 20 కేజీల పైబడి గంజాయిని స్వాధీనం చేసుకున్నారని విశ్వాసనీయ సమాచారం.

# పాక్సో కేసు లో నిందితుడికి,పది సంవత్సరాల జైలు శిక్ష

**గోవిందరావు పేట ప్రభాతవార్త.** ఫోక్సో కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగర జైలు శిక్ష పడింది. దీనికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ శబరీష్ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. చల్వాయి గ్రామానికి చెందిన గోదా తిరుపతి అను వ్యక్తి 2022 సంవత్సరం లో ,మైనర్ బాలికని ప్రేమ పేరుతో పెళ్లిచేసుకుంటానని, మాయమాటలు చెప్పి అత్యాచార యత్నానికి ప్రయత్నించగ తరువాత బాధిత బాలిక పసర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యగా, ఆనాటి ఎస్సై కరుణకర్ రావు కేసు నమోదు చేసి, కేసు దర్యాప్తు అనంతరం కోర్ట్ యందు ఛార్జ్ షీట్ దాఖలు చేయగా, ములుగు జిల్లా జడ్జి ఎస్. వి. పి. సూర్య చంద్ర కళ కేసు ట్రయిల్ నిర్వహించ గా పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి.హెచ్. సత్యనారాయణ, తగు సాక్షులను కోర్ట్ యందు హాజరు పరిచారు. బాలికపై అత్యాచారానికి పాల్పడినట్టుగా నేరం రుజువైంది. దీంతోగురువారం నాడు నిందితునికి 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు 14,000 వేల రూపాయల జరిమానా విధిస్తు, బాధితురాలికి 5 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని, తుది తీర్పును వెల్లడించారు, జిల్లాఎస్.పి. డాక్టర్. పి.శబరిష్. సాక్షులను కోర్ట్ లో ప్రవేశ పెట్టిన పసర ఎస్.ఐ. కమాలకర్ ని,కోర్ట్ కానిస్టేబుల్ గిరివాసును, మోనికలని ఎస్.పి.అభినందించారు

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

## ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

**ఆగస్టు 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

హనుమకొండ జిల్లా పరిధిలోని పలు మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులతో శుక్రవారం రోజున ప్రభుత్వం మాజీ చీఫ్ విప్ పశ్చిమ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూరానున్నస్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఓటర్ల ముసాయిదా క్షుణంగా



పరిశీలించాలని కోరారు.ఓటర్ల జాబితాలోని తప్పులను స్థానిక బీఎల్వోల దృష్టి తీసుకెళ్లి సవరణలు జరిగే విధంగా చూడాలని సూచించారు.ఓటర్ల జాబితాలోని నూతన ఓటర్ల వివరాలను సరిచూసి, వారిని కలిసే ప్రయత్నం చేయాలని అన్నారు.20 నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరగుతోందని, ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలను, వాటిని అమలు చేయకపోవడాన్ని వివరించాలని సూచించారు.కేసీఆర్ 14 ఏండ్ల ఉద్యమ ప్రస్థానాన్ని, 10 ఏండ్ల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తు లేకున్నా, పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.పార్టీలోని అందరిని కలుపుకొని పోయి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి గుణపాఠం వచ్చేలా ఎన్నికల్లో సత్తా చాటాలని అన్నారు. ప్రజలు కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ని కోరుకుంటున్నారని, ఈ అవకాశాన్ని పార్టీ శ్రేణులు వినియోగించుకోవాలని తెలిపారు.నిత్యం ప్రజల్లో ఉంటున్న బీఆర్ఎస్ శ్రేణులు నేటి నుంచి స్థానిక ఎన్నికల ఫలితాలు వచ్చే వరకు మరింత ఐక్యంగా, నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.

# డీజిల్ దొంగ అరెస్ట్, 40 వేల రూపాయల డీజిల్ రికవరీ

## బ్లాక్ మార్కెట్లో ఆర్టీసీ అద్దె బస్సుల డీజిల్ అమ్మకం

## గతంలో కూడా నర్సంపేటలో డిపోలో డీజిల్ దొంగతనం

## దర్యాప్తు చేపట్టిన హన్మకొండ పోలీసులు

**ఆగస్టు 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

గత కొద్ది రోజుల క్రితం హనుమకొండ డిపోలో అద్దె బస్సు క్లీనర్ సుమారు 1000 లీటర్ల డీజిల్ కాజేసి ప్రైవేట్ ట్రావెల్స్ కి అమ్మడం చర్చాంశ నియంగా మారింది. వివరాల్లోకెళ్తే హనుమకొండ డిపోలో బండారి రాజు అనే అద్దె బస్సు ఓనర్ తన బస్సు టీఎస్ 03 యుబి 8488 ను హనుమకొండ డిపోలో గత ఐదు సంవత్సరాలుగా హైర్ బస్ నడుపుతున్నాడు. డ్రైవర్ల కొరత కారణంగా బస్సు డ్రైవర్ రాకపోవడంతో బస్సు ను హన్మకొండ బస్టాండ్ లో పార్కింగ్ చేశాడు. ఇదే అదనుగా భావించిన ఆ బస్సు క్లీనర్ పి. వెంకటేష్ హనుమకొండ జనగామ రూట్లో విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పి ఆగస్టు 1 నుండి 14 వ తారీకు వరకు ప్రతి రెండు రోజులకు ఒకసారి డిపోలోని డిజిల్ బస్సులో పోయించుకుని ఆ డీజిల్ ని బయట ప్రైవేటు ట్రావెల్స్ కు అమ్ముకున్నాడు. విషయం తెలుసుకున్న బస్సు యజమాని బండారి రాజు వెంటనే హన్మకొండ పోలీస్ స్టేషన్లో పి. వెంకటేష్ పై



ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీసులు వెంకటేష్ ను అరెస్ట్ చేసి 40 వేల రూపాయల డీజిల్ రికవరీ చేశారు. అనంతరం విచారణ జరిపి ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి కోర్టుకు పంపించగా కోర్టు వారు 14 రోజులు రిమాండ్ విధించి పరకాల సబ్ జైలుకు పంపించారు. గతంలో కూడా నర్సంపేట డిపోలో డీజిల్ దొంగతనం జరిగిందని ఆ దొంగతనం చేసిన వారికి ఇతనికి ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే అనుమానంతో హనుమకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో పూర్తి విచారణ చేపట్టిన పోలీసులు క్లీనర్ పి. వెంకటేష్ ని తిరిగి విచారణ కోసం తమకు అప్పగించాలని కోర్టుకు పిటిషన్ దాఖల్ చేసినట్టు తెలుస్తోంది. దినంతటికీ కారణం ఆర్టీసీలో ఔట్సోర్సింగ్ విధానం అని చెప్పక తప్పదు. ఈ విధానంలో ప్రైవేటు వ్యక్తులు డిపోలలో ఆర్టీసీ బస్సులకు, ఆర్టీసీ బస్సులకు డీజిల్ పోయటం వారి విధి. కానీ ఏ బస్సు ఎటు పోతుందో వారికే తెలియదు, దీనివల్ల ఆర్థిక అరాచకత్వం పెరిగి ఆర్టీసీ నష్టాలకు కారణమయ్యే పరిస్థితి ఏర్పడింది. పర్మినెంట్ ఉద్యోగి అయితే అతనిపై ఆర్టీసీ యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకునేది ఔట్సోర్సింగ్ విధానం వల్ల చర్యలు తీసుకున్న ప్రయోజనం లేదు. డీజిల్ పోసే వ్యక్తి ఇక్కడ కాకపోతే మరో చోట పని చేస్తాడు. ఇంత బహిరంగంగా సుమారు 1000 లీటర్ల డీజీలు డిపోలోంచి బయటికి వెళ్లి ట్రావెల్స్ బస్సులకు కి అమ్మిన ఎవరికి వారు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. ఇదే విషయాన్ని స్థానిక ప్రభాతవార్త హన్మకొండ డిపో మేనేజర్ ను ప్రశ్నించగా సంబంధిత బస్సు యజమాని బండారి రాజు మాకు రాతపూర్వకంగా ఎటువంటి కంప్లైంట్ ఇవ్వలేదని, ఇస్తే తప్పకుండా విచారణ చేపడతామని అన్నారు. ఏది ఏమైనా ఆర్టీసీలో పర్మినెంట్ ఉద్యోగం అయితే చిన్న తప్పు జరిగిన వెంటనే చార్జిషీట్లు సస్పెన్షన్లు రిమూవల్స్ అయ్యేవారు, కానీ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కావడంతో ఎవరు ఏమి చేయలేకపోతున్నారు. ఔట్సోర్సింగ్ విధానం వల్ల ఆర్టీసీకి జరిగే నష్టాన్ని అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఉద్యోగులు బహిరంగ చర్చించుకోవడం చర్చనీయంగా మారింది.

# మైబైల్ ఫోన్ దొంగలు అరెస్ట్

## హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్

**ఆగస్టు 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

వినాయక చవితి పండుగ సందర్భంగా రెండు రోజుల క్రితంలస్కర్ బజార్ మరియు కుమార్ పల్లి మార్కెట్లలో వస్తువులు తీసుకుంటుండగా కొంతమంది దొంగలు ఫిర్యాదుదారుల దృష్టి మరల్చి వారి జేబులో ఉన్న సెల్ ఫోన్ ని దొంగతనం చేసినారు. గురువారం హనుమకొండ పోలీస్ లు అట్టి దొంగతనం చేసిన జార్ఖండ్ కి చెందిన ఐదుగురు దొంగలను పట్టుకొని వారి వద్ద నుండి 1,50,000




విలువగల మూడు సెల్ ఫోన్ లను సీజ్ చేసి వారిని రిమాండ్ కి తరలించడం జరిగినది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ ఝార్ఖండ్ కి సంబంధించిన కొందరు దొంగల ముఠా రెండు రోజుల క్రితం హనుమకొండ స్టేషన్ పరిధిలో ఉన్న రద్దీ ప్రాంతాలలో ప్రజల దృష్టి మరల్చి ఒక ప్లాస్టిక్ కవర్ అడ్డుపెట్టి ప్రజల సెల్ ఫోన్ల దొంగతనం చేస్తున్నారు, కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ అన్నారు. దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన క్రైమ్ పార్టీ సిబ్బంది రావుఫ్, అశోక్, మరియు మహేందర్ లను సీఐ మచ్చ శివకుమార్ అభినందించారు.




# శ్రీ మహాత్మా హై స్కూల్ లో తెలుగు భాషా దినోత్సవం వేడుకలు

**రాయపర్తి ప్రభాతవార్త ఆగస్టు 29**



శుక్రవారం నాడు శ్రీ మహాత్మా హై స్కూల్ లో తెలుగు భాషా దినోత్సవం వేడుకలు జరిగాయి విద్యార్థులు తెలుగు భాషా సంస్కృతి సంప్రదాయాలు గురించి వివిధ రకాల ప్రదర్శనలు ఇచ్చారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గిడుగు వెంకటరమూర్తి జయంతి సందర్భంగా ఆయన ఫోటో కి పూలమాల వేసి మాతృ భాషా వేడుకలు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సరికొండ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మాతృ భాషా కన్న తల్లితో సమానమని మనం ఈరోజు ఇంత స్వేచ్ఛగా మాట్లాడానికి కారణం తెలుగు భాషా గొప్పతనం అని తెలిపారు విద్యార్థులు తెలుగు భాషా గొప్పతనం గురించి పాటలు ఆటలతో కనువిందు చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు అరుణ గౌతమి సైనిక సంజన మాధవి రజిత లావణ్య స్మిజ సుమలత అనితా కిరణ్ దయాకర్ పండరినాద్ రవీందర్ మహేందర్ జీవన్ కపిల్ సుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమానికి ఉచిత ఇండేన్ గ్యాస్ కనెక్షన్ అందజేత

**ప్రభాతవార్త సుబేదారి:**

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ వారు హంటర్ రోడ్డులోని ఏకశిలా వృద్ధాశ్రమానికి ఉచిత గ్యాస్ కనెక్షన్ ను అందజేయడం జరిగింది. రెండు సిలిండర్లతో పాటు హాట్ ప్లేటు, సురక్ష అప్రాన్ ను కౌండిన్య గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు అందజేసారు. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అసిస్టెంట్ మేనేజర్ కార్తీక్ మిశ్రా మాట్లాడుతూ ఇండేన్ గ్యాస్ సంస్థ ఏర్పడి 60 సంవత్సరాలు ఆయన సందర్భంగా ఈ ఉచిత గ్యాస్ కనెక్షన్ ను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా ఇండేన్ గ్యాస్ సంస్థ వారు ఉచిత గ్యాస్ కనెక్షన్ ను అందజేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. కౌండిన్య గ్యాస్ ఏజెన్సీ లయన్ వామన్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇందుశేఖర గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి లయన్ వెంకట్, థౌ జెండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు పరికిపండ్ల వేణు, కార్యదర్శి వైద్యం రాజగోపాల్, సభ్యులు ప్రొఫెసర్ దయాకర్ రావు, కుసుమ సత్యనారాయణ, వృద్ధాశ్రమ ప్రతినిధులు మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ జిల్లా గ్రామపంచాయతీల్లో ముసాయిదా జాబితా

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా బ్యూరో,29 ఆగస్టు, ప్రభాత వార్త



వరంగల్ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రదర్శించామని, ఓటర్ల ముసాయిదా జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలియజేయాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారంజిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం కలెక్టర్ సమావేశమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలోని 317 గ్రామ పంచాయతీల పరిధిలోని 2754 వార్డులలో 3,83,736 ఓటర్లతో డ్రాఫ్ట్!! ఓటర్ జాబితా ఆగస్టు 28న (గురువారం) విడుదల చేశామని చెప్పారు. జిల్లాలోని ప్రతీ గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 30 లోపు తెలియజేయాలని, 31 లోపు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురిస్తామని చెప్పారు. అలాగే గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు 2754 డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల చేశామని, వీటిపై అభ్యంతరాలను ఈనెల 30 లోపు సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో అందించాలన్నారు. అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఐ ఎన్ సి నిహాల్, బిజెపి హరిశంకర్, నిశాంత్, బీఎస్పీ మనీ, సిపిఐ (ఎం) రంగయ్య, ఆల్ ఇండియా మజిలీస్ ఎం. ఏ. సుబాన్, టిడిపి లక్ష్మణ్, వైఎస్సార్ సిపి రజినీకాంత్ తదుతరులు పాల్గొన్నారు.




## స్నేహితుని జ్ఞాపకార్థం గా బహుమతులు

భీమదేవరపల్లి ఆగస్టు 29 ప్రభాతవార్త:



ముల్కనూర్ లో విద్యార్థులకు స్నేహితుని జ్ఞాపకార్ధంగా బహుమతులు ప్రధానం చేశారు. శుక్రవారం రోజున ఇటీవల అకస్మాత్తుగా మరణించిన ఈరల్లశ్రీనివాస్ జ్ఞాపకార్ధంగా ప్రాణ స్నేహితులు ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్, ఏ కె వి ఆర్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్ జాలి ప్రమోద్ రెడ్డి జక్కుల రాజు జక్కుల అజయ్ దొంతరవేణి శ్రీనాథ్ గోలి రవి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## బడా బకాయి దారులే లక్ష్యంగా పన్ను వసూళ్లు చేయండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### రెవెన్యూ అధికారులతో పన్ను వసూళ్ల పురోగతి పై సమీక్ష

వరంగల్ జిల్లా బ్యూరో, 29 ఆగస్టు , ప్రభాత వార్త



బడా బకాయి దారులే లక్ష్యం గా పన్ను వసూళ్లు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్లో రెవెన్యూ అధికారులు సిబ్బంది తో పన్ను వసూళ్ల పై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వార్డ్ ఆఫీసర్ బిల్ కలెక్టర్ ప్రతిరోజు 10 గృహాల నుండి బిల్లులు తప్పక వసూలు చేయాలని, పెద్ద మొత్తంలో బకాయి పడి ఉన్న వారిపై ప్రత్యేక దృష్టి సారించి పన్ను వసూళ్ల.జరపాలని, వార్డు ఆఫీసర్లకు కూడా లాగిన్ లు ఇచ్చి నల్లా కలెక్షన్లను తనిఖీ చేయాలని, నల్ల కనెక్షన్ ఉందో లేదో పరిశీలించి ఉన్నట్లయితే సరి అయినదేనా నిర్ధారణ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అయ్యి ఇందిరమ్మ ఇళ్ల ఇప్పటివరకు నిర్మాణం మొదలు పెట్టని వారికి నోటీసులు ఇచ్చి అనుమతులు రద్దు చేయాలని, కొత్తవారు అర్హులు అయి ఇళ్ళు మంజూరు కానీ వారు ఉంటే వారి జాబితాను పంపించాలని, మార్క్ ఔట్ ఇవ్వని వారివి వెంటనే మార్కింగ్ ఇవ్వాలని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, జి,రవీందర్, ఆర్ ఓ లు శ్రీనివాస్ షహజాది బేగం ఆర్ ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నీటి సరఫరా బంద్

### శివ నగర్ పల్లవి హాస్పిటల్ వద్ద ప్రధాన పైప్ లైన్ కు జరుగుతున్న మరమ్మత్తు పనులు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వరంగల్ పరిధి శివ నగర్ పల్లవి హాస్పిటల్ వద్ద ప్రధాన పైప్ లైన్ కు మరమ్మత్తు పనులు జరుగుతున్న నేపద్యం లో నేడు (శనివారం) నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు బల్దియా కాశీబుగ్గ సర్కిల్ ఇంచార్జి ఈ ఈ సంతోష్ బాబు నేడోక ప్రకటన లో తెలిపారు. ఇట్టి కారణం గా శివ నగర్, చింతల్, ఖిలా వరంగల్ ప్రాంతాలలో శనివారం నీటి సరఫరా జరగదని కావున ఇట్టి ప్రాంత వాసులు గమనించి సహకరించాలని ఇంచార్జి ఈ ఈ కోరారు.

## శారీరక శక్తితోనే మానసిక శక్తి

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 29 ప్రభాతవార్త :



శారీరక శక్తితోనే మానసిక శక్తి" అని కేయూ వీసీ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య అధ్యక్షతన, స్పోర్ట్స్ బోర్డు ప్రాంగణంలో భారతదేశపు హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి "నేషనల్ స్పోర్ట్స్ డే" సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడా కారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆరోగ్యకరమైన యువత దేశానికి సంపద, నిజమైన ఆస్థి అన్నారు, క్రీడల ద్వార ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుంది అన్నారు. శారీరికంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలి అన్నారు. యువత మేజర్ ధ్యాన్ చంద్ ను ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేత స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య నేషనల్ స్పోర్ట్స్ డే ప్రతిజ్ఞ చేయించారు. ఒలింపిక్ టార్చ్‌కు పూలమాలలు వేశారు. మేజర్ ధ్యాన్ చంద్ జయంతి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్, హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్, డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ ఎ.టి.బి.టి. ప్రసాద్‌తో పలువురు పాల్గొన్నారు.

**- స్పోర్ట్స్ హాస్టల్‌కు మేజర్ ధ్యాన్‌చంద్ స్పోర్ట్స్ హాస్టల్ గా నామకరణం...:**

భారతదేశపు హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని కాకతీయ విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ హాస్టల్ కు మేజర్ ధ్యాన్ చంద్ స్పోర్ట్స్ హాస్టల్" నామకరణం చేసినట్టు ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్ తెలిపారు.

## వ్యాపార విశ్లేషణలో వినియోగంపై అవగాహన కలిగి ఉండాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 29 ప్రభాతవార్త :




కామర్స్ కాలేజీ రెండవ రోజు కార్యశాలలో భాగంగా ఎని.ఐ.టి. ఆచార్యులు డాక్టర్ రాహుల్ తంగేడ మాట్లాడుతూ వ్యాపార విశ్లేషణలో డేటా సేకరణతోపాటు దాని వినియోగంపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ముఖ్యంగా మార్కెంటింగ్, ఫైనాన్స్, మానవ వనరులలో ముఖ్యం అన్నారు. మార్కెట్ చాల వైవిధ్యంగా, వేగంగా మారుతుంది అని అటువంటి తరుణంలో డేటాపై గొప్పమేధస్సు ఉండాలన్నారు. వ్యాపార విశ్లేషకులు కీలక నైపుణ్యాలు కలిగి ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అమరావేణి, ఆచార్య రాజేందర్, ఆచార్య ఎస్.నరసింహచారి, ఆచార్య వరలక్ష్మి పాల్గొన్నారు,

## నా భూమి నాకు ఇప్పించండి

### మాజీ ఉపసర్పంచ్ సిద్దిమల్ల కృష్ణ

భీమదేవరపల్లి ఆగస్టు 29 ప్రభాతవార్త:



కొత్తకొండ గ్రామంలోని వారసత్వంగా వచ్చిన భూమిని కబ్జా గురైందని నా భూమి నాకు ఇప్పించండి అని మాజీ ఉపసర్పంచ్ సిద్దిమల్ల కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తకొండ గ్రామ శివారులోని వారసత్వంగా 564 ఇ2 సర్వే నంబర్ లో పత్తిపాక రాజేశం అనే వ్యక్తి రెండు గుంటల భూమిని ఇంటి పర్మిషన్ తీసుకుని 15 గుంటలు కబ్జా చేశాడని కబ్జా గురైన భూమిని అధికారులు చొరవ తీసుకొని ఇప్పించి నాకు న్యాయం చేయాలని సిద్ధమల్ల కృష్ణ కోరారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఐసిటి ఇన్ఫోసిస్ అసెస్మెంట్ పరీక్ష

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 29 ప్రభాతవార్త :

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ నిర్వహించిన ఐసిటి అకాడమీ, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి "ప్రీమియర్ బ్యాంకర్" మీదశిక్షణ, ఉద్యోగ కల్పన కొరకు ప్రీ అసెస్మెంట్ పరీక్ష నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 74మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి , వైస్ ప్రిన్సిపల్ మిస్టర్ ఎస్.ఎం.రెహమాన్, ఐసిటీ ప్రతినిధి మిస్టర్ షేక్ గౌస్ పాషా, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ఎల్. జితేందర్, కామర్స్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ షాడా స్వామి, కామర్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు డాక్టర్ కే. సాయిశరణ్, డాక్టర్ మయూరి శ్రీవాత్సవ, డాక్టర్ ఏ.సునీత పాల్గొన్నారు.



# కోర్టు తీర్పు ఏరకంగా ఉన్నా ఎదుర్కోవడానికి సిద్ధం..!

**- ఎన్నికలు ఏవైనా ఎగరాల్సింది కాంగ్రెస్‌జెండానే..!!**

**- ఎన్నికలను ఎవరూ ఆశామాషీగా తీసుకోవద్దు..**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : స్థానిక సంస్థల ఎన్నికలను ఎవరూ కూడా ఆశామాషిగా తీసుకోవద్దని, ప్రతీగ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. స్టేషన్‌ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్‌లో నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, ముఖ్యనాయకులతో శుక్రవారం నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై ఇంకా స్పష్టత రాలేదని, రేపు జరిగే క్యాబినెట్ సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. ఒక్కో ఎంపీటీసీ స్థానానికి ఇద్దరు ఇన్‌చార్జిల నియామకం ఉంటుందని, ఇన్‌చార్జిలు గ్రామంలోని అందరి అభిప్రాయాలు తీసుకొని రెండునుంచి మూడుపేర్లను సిఫార్సు చేయాలని తెలిపారు. అలాగే గ్రామస్థాయిలో గ్రామ కమిటీలు బలంగా లేవన్నారు. సర్పంచ్‌ల ఎంపికకు గ్రామంలో ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయాలని, అందరి ఏకాభిప్రాయంతో రెండునుంచి మూడుపేర్లు సిఫార్సు చేయాలని, సర్పంచ్, ఎంపీటీసీల అభ్యర్థుల ఎంపిక బాధ్యత మండల కమిటీలదేనని తెలిపారు. అందరిని సమన్వయం చేసుకొని వెళ్లే వారినే ఇన్‌చార్జిలుగా ఎంపికచేసుకోవాలని, కమిటీ సిఫార్సు చేసిన అభ్యర్థిని గెలిపించే బాధ్యత కూడా ఐదుగురు సభ్యుల కమిటీదేనని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫలితాలు సాధించిన వారే నిజమైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అని సూచించారు. ఎన్ని బేదాభిప్రాయాలు ఉన్నా ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలని, నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగరాలన్నారు. ప్రజలనుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై సానుకూల స్పందన ఉందని, ఆ సానుకూలతను స్థానిక ఎన్నికల్లో సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రానన్ని నిధులు, జరగనన్ని పనులను తీసుకవచ్చానని, ఉమ్మడి జిల్లాలో ఏ నియోజకవర్గంలో జరగనన్ని పనులు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో అన్నిజిల్లాల్లో యూరియా కొరత ఉందని, మన జిల్లాలో లేదన్నారు. రెండురోజుల్లో మరో ఐదువందల మెట్రిక్ టన్నుల యూరియా మన జిల్లాకు రాబోతుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని రిజర్వాయర్లలో నీళ్ల నింపుకున్నామని, వానాకాలమే కాదు యాసంగి పంటలకు కాలువల ద్వారా సాగునీరు అందిస్తానని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి రెండుపంటలకు సాగునీరు అందించే బాధ్యత నాది అన్నారు. రానున్న మూడేళ్లలో నియోజకవర్గంలోని అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తానని, పార్టీకోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను ప్రజాప్రతినిధులుగా చూడాలన్నదే నా కోరిక అన్నారు. కోర్టు తీర్పు ఏరకంగా వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నానని, దాని గురించి మీరు ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. నియోజకవర్గంలో ఏం జరిగినా ఎమ్మెల్యే కడియం శ్రీహరి ద్వారానే కాంగ్రెస్‌పార్టీ ద్వారానే జరుగుతుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో వందశాతం విజయం సాధించి సీఎం రేవంత్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని ఎక్కువ నిధులు తీసుకవచ్చేందుకు అందరం కలిసికట్టుగా పనిచేద్దాం అని, కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగురవేద్దాం అని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం అన్నారు. ఎన్నికలు ఏవైనా ఎగరాల్సింది కాంగ్రెస్ జెండా మాత్రమేని, అభ్యర్థులను ఎంపికచేసేది మీరే వారిని గెలిపించేది కూడా మీరేనని పిలుపునిచ్చారు. సమావేశంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.




## నిరుద్యోగ యువతీ యువకులకు ఈనెల 30న జాబ్ మేళా

జనగామ టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త : ప్రైవేట్ సెక్టార్లో ఉద్యోగాల కొరకు ఈనెల 30వ తేదీ శనివారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాబుమేళలో పాల్గొనాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాదులోని అపోలో ఫార్మసీలో ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ అసోసియేట్ వంటి 80 పోస్టులకు జాబ్‌మేళా నిర్వహిస్తుందని విద్యార్థులుగా డి/ బి/ఎం ఫార్మసీ, ఎస్ఎస్‌సి నుండి పైఅర్హతలు కలిగి ఉండి 18 సంవత్సరముల నుండి 35సంవత్సరముల వయసులోపు కలిగి ఉండాలన్నారు. వేతనంగా 12వేల నుండి 25వేల వరకు అర్హతలను బట్టి వేతనం పొందవచ్చునని ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలు ఉంటాయన్నారు. అర్హతతో పాటు ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడేటా రెస్యూమ్‌లతోపాటు విద్యార్హి సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో జనగామ పట్టణంలోని సూర్యాపేట రోడ్డులో ఉన్న కలెక్టర్ కార్యాలయంలోని ఎస్.8.లో ఉదయం 10:30గంటలకు జాబుమేళకు హాజరు కావలసిందిగా కోరారు. ఇతర వివరములకు ఉపాధి కల్పనా శాఖ అధికారి కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మొబైల్ నెంబర్ 7995430401కు సంప్రదించాలన్నారు.

## నిర్మాణాలు ఇంకా వేగవంతం కావాలి

**- దశల వారీగా నగదుజమ**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



రఘునాథపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త : నిరుపేదలకు సొంత ఇంటికల సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జిల్లాలో వేగవంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. రఘునాథపల్లి మండలం మేకలగట్టు గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఇసుక కూడా ఉచితంగా ప్రభుత్వమే ఇస్తుందని, మేస్త్రీలు కూడా నిర్ణయించిన ధరప్రకారం ఇల్లు కట్టాలని, ఇల్లు కట్టుకునే లబ్ధిదారులు మేస్త్రీలకు ఎక్కువ ధర డబ్బులు ఇవ్వకూడదని అన్నారు. ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి దశల వారీగా ప్రభుత్వం నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేస్తుందన్నారు. ఇసుక, మొరం తదితర సామాగ్రి విషయంలో ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మేకలగట్టు నుండి జీబితండాకి వెళ్లే రోడ్ వద్ద నిర్మించిన బ్రిడ్జి మీద విద్యుత్, వివిధ మరమ్మత్తులను త్వరితగతిన పూర్తిచేసి ప్రయాణికులకు వినియోగంలోకి తీసుకరావాలని ఆర్ అండ్ బి, విద్యుత్‌శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, ఎంపీడీఓ, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తిలో లభించే సంతృప్తి వెలకట్టలేము

రఘునాథపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త : ప్రయోజకుడైన శిష్యుడు తారసపడి నమస్కారం చేసి పలుకరించినపుడు పొందే అనుభూతి అనిర్వచనీయం కనుక ఉపాధ్యాయ వృత్తిలో లభించే సంతృప్తి వెలకట్టలేమని కుర్రెముల యాదగిరి అన్నారు. 36సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి శుక్రవారం మండలంలోని మండలగూడెం ప్రభుత్వ పాఠశాల స్కూల్ అసిస్టెంట్‌గా పదవీ విరమణ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు అభినందన సభలో ఆయన మాట్లాడుతూ తనను అభినందించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తాను పనిచేసిన కోలుకొండ, నిడిగొండ, పెద్దమడురు, చించనకోట, మండలగూడెం తదితర ప్రతి పాఠశాలలో సహకరించిన సహచర ఉపాధ్యాయులు, గ్రామస్తుల ప్రోత్సాహ సహకారాలను గుర్తు చేస్తూ అభినందించారు. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పూర్వ ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఏ నరసింహారెడ్డి, ప్రస్తుత టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ఎన్.రాజు మండల విద్యాధికారులు ఇతరవక్తలు మాట్లాడారు. సమావేశంలో మండల విద్యాధికారి రఘునందన్‌రెడ్డి, నర్మేట మండలవిద్యాధికారి ఎం.ఐలయ్య, లింగాలఘనపూర్ మండలవిద్యాధికారి విష్ణుమూర్తి, లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వజిల్లా గవర్నర్ లయన్ కన్నపరశురాములు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ భారతి రవీందర్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుడు రామస్వామి తదితర ప్రముఖులు ప్రసంగించారు. ఈ సందర్భంగా యాదగిరి మాధవి దంపతులను పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు, వివిధ సంఘాల నాయకులు, బంధు మిత్రులు పాల్గొని ఘనంగా సన్మానించారు.



## ఉపాధ్యాయుడితోనే మా పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు

బచ్చన్నపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త : మా పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తును అందిస్తానని చెప్పిన చిన్నరామచర్ల ప్రాథమిక పాఠశాల శ్రీనివాస్‌రెడ్డి ఉపాధ్యాయుడిని తిరిగి పంపమని అభ్యర్థిస్తున్నామని చిన్నరామచర్ల గ్రామస్థుల విద్యార్థుల తల్లిదండ్రులు డిఈవోకి వినతిపత్రం అందించారు. తమ పిల్లల ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి సర్ బదిలీకి సంబంధించి తల్లిదండ్రులు డివోకి (జిల్లా విద్యాశాఖాధికారి)కి లేఖ రాస్తున్నారు. ఆయన పదోన్నతి పొంది వేరే పాఠశాలకు మారారు. "బడిబాట" (పాఠశాల నమోదు డ్రైవ్) కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి సర్ మా గ్రామాన్ని సందర్శించారని, వారి పిల్లల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుతానని, వారు రాణించడానికి సహాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. అతని హామీలను నమ్మి, దాదాపు 30మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. శ్రీనివాస్‌రెడ్డి సార్ లేకపోవడం వల్ల తమ పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని, డిప్యుటేషన్‌పై అయినా, ఆయనను తిరిగి తమ పాఠశాలకు కేటాయించాలని వారు ఇప్పుడు డిఈవోకి విజ్ఞప్తి చేస్తున్నారు.

## గణనాథుడికి కుంకుమార్చన పూజ



బచ్చన్నపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త : బచ్చన్నపేట మండల కేంద్రంలోని రెడ్డికాలనిలో గణేశుడికి కాలనీ మహిళలు శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపంవద్ద మహిళలు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయురారోగ్యాలతో పాడిపంటలతో అందరూ చల్లగా ఉండాలని, ఆవిఘ్నేశ్వరునికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాతూరి మంజుల, పడిగెల జయమ్మ, పాతూరి లలిత, పడిగెల రాజవ్వ, పాతూరి కవిత, పడిగెల మేఘమాల, పాతూరి మాధురెడ్డి, పాతూరి సప్నారెడ్డి , శ్వేతారెడ్డి పడిగెల, రమ్యరెడ్డి, కీర్తి ప్రియారెడ్డి, పడిగేల యువిక్షరెడ్డి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

బచ్చన్నపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త : బచ్చన్నపేట మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ భారతిదేవి తెలిపారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో ఆమె మాట్లాడుతూ పాఠశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు పలుసీట్లు ఖాళీలు ఉన్నాయని అన్నారు. ఖాళీ సీట్లకు స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటున్నామని, ఆసక్తిగల విద్యార్థులు తమ సర్టిఫికేట్లతో ప్రిన్సిపాల్ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.



# అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం ఇందిరమ్మ పాలన: ఎమ్మెల్యే దొంతి

నల్లబెల్లి ఆగస్టు 29 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనంగా ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి ముఖ్య నాయకులు దిడ్డిరాజు.వక్కల సంతోష్.లు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే దొంతి కండువా కప్పి ఆహ్వానించడంతోపాటు మాట్లాడుతూ.. అర్హులైన నిరుపేదలకు సొంత ఇంటి కలలు నిజం చేస్తు అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయడాన్ని గమనిస్తున్న అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తూ దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజిరెడ్డి.నారక్కపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీపతి సుమన్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి మాజీ ఉపసర్పంచ్ వడ్లూరు రమేష్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ కోడూరు రాయసాబ్ ఓరుగంటి రఘు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం విజయవంతం చేయాలి

**-తాసిల్దార్ ముప్పుకృష్ణ**

నల్లబెల్లి ఆగస్టు 29 ప్రభాతవార్త



నేడు మండలంలోని ముచ్చింపుల గ్రామంలో (సివిల్ రైట్స్ డే) పౌర హక్కుల దినోత్సవం నిర్వర్తిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తాసిల్దార్ ముప్పుకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము నేడు మండలంలోని ముచింపుల గ్రామంలో రైతు వేదికలో నిర్వహించే (సివిల్ రైట్స్ డే) పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన మండల ప్రజలను కోరారు.

## నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి

నర్సంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బహుజన్ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనద్వారా మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు పంట నష్టం కింద వెంటనే అందించాలని, భారీ వర్షాల వల్ల ఇల్లు నేలమట్టమైన కూలిపోయిన ప్రజలకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అతి భారీ వర్షాల వల్ల ప్రజల జీవనం స్తంభించకపోయి అతి కష్టాలు పడుతున్న ప్రజలకు తెలంగాణ ప్రభుత్వము ప్రత్యేకంగా వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి వరదలలో చిక్కుకుపోయిన ప్రజలను రక్షి ంచి వైద్య సదుపాయంతో పాటు నష్టపరిహారం అందించి తెలంగాణ ప్రజల్ని ఆదుకోవాలని అలాగే రాబోయే రోజుల్లో అతి భారీ వర్షాల వల్ల ప్రజలకు ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ యంత్రాంగం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఆరోగ్యాలను పర్యవేక్షి స్తూ వారిని సురక్షి త ప్రాంతాలకు తరలించాలని పత్రిక ముఖంగా ప్రభుత్వాన్ని కోరారు.

## ఆర్య సమాజ్‌లో మహాన్నప్రసాద వితరణ

నర్సంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త



పట్టణంలోని ఆర్య సమాజ్‌లో గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా మూడవరోజు దొడ్డిపాటి అనిల్ రజిని (విశ్వం సౌండ్స్) దంపతులచే మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 1500 మందికిపైగా భక్తులు పాల్గొన్నారని వితరణ దాతలు అనిల్ తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ అన్ని ఆడంబరాలు మరిచిపోయి అందరూ ఒకచోట చేరి సంపత్తి భోజనం చేయడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్య సమాజ్ వినాయక మండపం నిర్వాహకులు పెండెం శివానంద్,మండ హరీష్, పుల్లూరి శ్రీనివాస్,పుల్లూరి చిన్న రవి ,పుల్లూరి స్వామి గౌడ్ తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతాం

**-ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు గడపగడపకు ఎంసిపిఐ(యు)**

నర్సంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త




కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతామని అందుకోసం నర్సంపేట డివిజన్లో గడపగడపకు ఎంసిపిఐ (యు) నేతలు వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుంటారని ఎంసిపిఐ (యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ వెల్లడించారు. శుక్రవారం పార్టీ నర్సంపేట మండల కమిటీ సమావేశం భైరబోయిన నర్సయ్య అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. తొలుత వామపక్ష నేతలు సురవరం సుధాకర్ రెడ్డి, ఎంసిపిఐయు కేరళ నాయకులు నారాయణన్ మృతి పట్ల సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు .అనంతరం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రమేష్ మాట్లాడుతూ పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేస్తూ, మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరు బాటకు శ్రీకారం చుడుతామన్నారు. భారత రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ బిజెపి ప్రభుత్వం దేశ సంపదనంతా కార్పొరేట్ బడా బాబులకు ధారా దత్తం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మతం పేరుతో భారత పౌరుల పట్ల చిచ్చు పెడుతున్న బిజెపి సర్కార్ విదేశీ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను ఏకం చేసి ఉద్యమాలకు సన్నద్ధం చేస్తామన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపురావు, వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, కేశెట్టి సదానందం, కర్నే సాంబయ్య, గుర్రం రవి గణిపాక బిందు, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కళా ఉత్సవ వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త



మండలంలోని అమీనాబాద్ మోడల్ పాఠశాల కళాశాలలో శుక్రవారం మండల స్థాయి కళ ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని 9 నుండి ఇంటర్ చదివే విద్యార్థులు చిత్రలేఖనం, ముఖాభినయం, జానపద నృత్యం, వాజ్యకళలు, గానం, స్కిట్, టుడి, త్రీడి పెంటింగ్ తదితర విభాగాల్లో విద్యార్థులు ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎంఇవో బైరి సరళ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మక శక్తిని పెంపిందించేందుకు ఈ పోటీలు దోహద పడుతాయన్నారు. చదువులతో పాటు విద్యార్థులు పోటితత్వాన్ని అలవర్చుకొని వివిధ రంగాలలో రాణించాలన్నారు. జిల్లా, మండల స్థాయిలో నిర్వహించిన పోటిల్లో పాల్గొంటారన్నారు. గెలుపొందిన వారికి సర్టిఫికెట్‌తో పాటు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్ జ్యోతి, కస్తూర్బా ప్రిన్సిపాల్ ఎం.జ్యోతి, ఉప్పరపల్లి హైస్కూల్ హెచ్ఎం జయతో పాటు క్రీడల జోనల్ కన్వీనర్ వీరగోని స్వప్న, పిన్నింటి బాలాజీరావు, రాజు, రాము, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




## పింఛన్ ఇప్పిస్తానని

**-భూమి రిజిస్ట్రేషన్**

**-కుమారుడు మోసగించాడని తల్లి నిరసన**

నల్లబెల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త



ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న తన కుమారుడు పింఛన్ ఇప్పిస్తానని మోసగించి, వారసత్వంగా వస్తున్న భూమిని భార్య పేరునా ౦పట్టా చేసుకున్నాడని ఓ తల్లి ఆవేదన వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మందకృష్ణ మాదిగను ఊకల్ శివారులో ఫంక్షన్ హాల్లో గురువారం జరిగిన కార్యక్రమంలో వృద్ధురాలు తన గోడలు వినిపించింది. మృతురాల సమస్యలు విన్న మందకృష్ణ మాదిగ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని భరోసా కల్పించారు. బాధితురాలు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన లద్దునూరి సూరమ్మ భర్త ఇటీవల మృతి చెందాడు.ఈ నేపథ్యంలో వారసత్వంగా వచ్చిన ఎకరం పదిగుంటల భూమిని ఆమె తన పేరిట పట్టా చేయించుకుంది. ఆమె రెండో కుమారుడు యుగేంధర్ గూడూరులో ఎక్సైజ్ కానిస్టేబుల్గా పనిచేస్తున్నాడు. ఈక్రమంలో యుగేంధర్ తల్లికి వితంతు పింఛన్ ఇప్పిస్తానని నమ్మబలికి తహసీల్దార్ కార్యాలయానికి తీసుకువెళ్లి తన భార్య పేరా ఆ భూమి కొనుగోలు చేసినట్లు తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న సూరమ్మ రోదిస్తూ అధికారులను సంప్రదిస్తూ న్యాయం చేయాలని కోరిన, నిరసన కార్యక్రమాలు చేపట్టిన పట్టించుకోవడంలేదని వాపోయారు. తల్లిని మోసగించిన కుమారుడు యుగేంధర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నయాబ్ తాసిల్దార్ నియమించండి

**-పరిపాలన సౌలభ్యానికి సహకరించండి**

నల్లబెల్లి ఆగస్టు 29 ప్రభాతవార్త

నల్లబెల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న నయాబ్ తాసిల్దార్ పోస్టును వెంటనే భర్తీ చేసి ప్రజలకు అందించే పరిపాలన సౌలభ్యానికి ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ సహకరించాలని తెలంగాణ దళిత విద్యావంతుల జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నల్లబెల్లి మండల నయాబ్ తాసిల్దార్ గా విధులు నిర్వహించిన రాజేష్ ఖన్నా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో తాసిల్దార్ కార్యాలయంలోని ఆయన స్థానంలో మరొకరు నియామకం కాకపోవడం తో వివిధ పనుల కోసం వచ్చే మండల ప్రజలకు తాసిల్దార్ కార్యాలయంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో నయాబ్ తాసిల్దారును నల్లబెల్లి మండల కేంద్రంలో నియమించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ద్వారా కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సత్య శారద త్వరలో నయాబ్ తాసిల్దారును నియమిస్తామని తెలిపారు అయినప్పటికీ ఇప్పటివరకు నియామకం చేపట్టకపోవడంతో మండల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను జిల్లా కలెక్టర్ మరొక మారు పరిశీలించి వెంటనే నయాబ్ తాసిల్దారును నియమించి రెవిన్యూ సమస్యలను పరిష్కరించి మండల ప్రజలను ఆదుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ కోరినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అనగారిణ వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నెల్. అరుణ్. సామల దేవేందర్. తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**రంగయ్య పల్లి లో మడేలయ్యా ఆలయానికి శంకుస్థాపన**

**కొడవడంచలో గ్రామపంచాయతీ నిర్మాణానికి భూమి పూజ**



రేగొండ ఆగస్టు 29 ప్రభాతవార్త :


దేవాలయాల అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని కొడవటంచ గ్రామంలో రూ.20 లక్షల తో నూతన గ్రామ పంచాయితీ భవనం, కోటంచ లక్ష్మి ృ నరింహస్వామి దేవస్థానంలో పలు అభివృద్ధి పనులు భూమి పూజ చేశారు. అనంతరం రంగయ్య పల్లి గ్రామంలో మాండలయ్య గుడి కి రూ.5 లక్షలు, రేణుక ఎల్లమ్మ గుడి ప్రహారి గోడకు రూ.15 లక్ష లతో శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని అన్నారు. కోటంచ దేవాలయాన్ని మరో యాదగిరి పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రజల అభివృద్ధే ప్రభుత్వ అభివృద్ధేనని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయ లక్ష్మీ ృ, ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఏ సిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, కోడవటంచ ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, కొడవటాంచ ఆలయ కార్యనిర్వాణాధికారి మహేష్, తాసిల్దారు శ్వేతారావు, ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు మేడం ఉమేష్ గౌడ్, పుల్లూరి బాబురావు, పున్నం రవి, ఎర్రబెల్లి రవీందర్ రావు, మండల నాయకులు మైస బిక్షపతి, కేసిరెడ్డి ప్రతాపరెడ్డి, మేకల బిక్షపతి, గంగుల రమణారెడ్డి, నిమ్మల విజేందర్, పల్నాటి శ్రీనివాస్, పట్టెం శంకర్, బోయిన్ వినోద్, బొజ్జం రవి, క్యాతం సదయ్య, పబ్బ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

చిట్యాల, ఆగస్టు 29 ప్రభాతవార్త :



మండలంలో ని వివిధ గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శుక్రవారం పరామర్శించారు. మండల కేంద్రంలో ఆంధ్రప్రభ రిపోర్టర్ బుర్ర చక్రపాణి హోంగార్డు బుర్ర దేవేందర్ ల తండ్రి బుర్ర రాజయ్య ఇటీవల మృతి చెందారు. నైన్ పాక గ్రామానికి చెందిన కట్టే కోళ్ల రాజు నాయనమ్మ లక్ష్మి ృ, అదే గ్రామానికి చెందిన గొడుగు కుమార్ తల్లి ఐలు మల్లక్క, రాయరాకుల రమేష్ తల్లి సమ్మక్క, ఓ డితల బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు రాసురి మొగిలి భార్య మాజీ ఎంపీటీసీ రాసురి ప్రమీల లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కలిగించారు. పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి ఏ రు కొండ రాజేందర్,మండల అధికార ప్రతినిధి పిట్ట సురేష్ బాబు, కొత్తూరి రాజిరెడ్డి, పాండ్రాల వీరస్వామి, బైరం భద్రయ్య,చిలుముల రమణాచారి, దామెర రాజు, బుర్ర రఘు, బుర్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:

ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారి ల సన్ వాల్ స్కూల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి భూపాలపల్లి మండలంలోని ఆజంనగర్ గ్రామానికి చెందిన గోవింద శ్రీకాంత్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై మంజునగర్ వెళ్తుండగా మార్గం మధ్య సన్ వాలీ స్కూలు ఎదుట యూటర్న్ తీసుకుంటున్న లారీ ఢీకొంది. దీంతో సదరు వ్యక్తి కింద పడిపోగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆ వెంటనే గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం అతన్ని భూపాలపల్లి లోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాద ఘటన శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో జరిగినట్లు స్థానికుల ద్వారా తెలిసింది గాయపడిన వ్యక్తి పరిస్థితి నిలకడగానే ఉండగా పోలీసులు ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించినట్లు తెలిసింది.

## గని కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త

సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య డిమాండ్ చేశారు. కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు భూపాలపల్లి ఏరియాలో నిరసన కార్యక్రమంను చేపట్టిన అనంతరం జీఎం రాజేశ్వర్‌రెడ్డి సమస్యలతో కూడిన వినతి పత్రంను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాస్తవ లాభాలపై 35 శాతం లాభాల వాటా కార్మికులకు చెల్లించాలని, కార్మికులకు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని, అలవెన్స్‌లపై ఐటి యాజమాన్యం చెల్లించాలని, అనారోగ్య కారణాలతో మెడికల్ బోర్డుకు వెళ్లిన కార్మికులందరిని అన్‌ఫిట్ చేయాలన్నారు. వేలం పాటతో సంబందం లేకుండా సింగరేణిలో నూతన గనులను చేపట్టాలని, సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను తక్షనమే చెల్లించాలని కోరారు. కొత్తగా ప్రవేశపెట్టిన ట్రాన్స్‌ఫర్ విధానంను రద్దు చేయాలని, పారదర్శకంగా అమలు చేయాలని కోరుతూ సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అదే విధంగా సెప్టెంబర్ 2న చలో కొత్తగూడెం కార్యక్రమంను చేపట్టినందున కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు రత్నం అవినాష్, దేవరకొండ మదు, నాయకులు చీకటి వంశీ, అన్నాడి మల్లారెడ్డి, బాసనపల్లి కుమారస్వామి, సురేష్, నలిగేటి రమేష్, మహేందర్, యాదగిరి, సాంబయ్య, ప్రవీణ్, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.



## టిఎస్‌జేయూ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా సుధాకర్

భూపాలపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త



తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (ఎన్‌యూజేఐ) రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా సీనియర్ జర్నలిస్ట్ తడుక సుధాకర్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారగాని పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించిన రాష్ట్ర నాయకులకు, జిల్లా అధ్యక్షులు సంతోష్, ప్రధాన కార్యదర్శి రవీందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టల సమస్యలపై రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అహర్నిషలు కృషి చేస్తామని ప్రకటించారు.

**సంఘంలో పలువురి చేరిక :** పట్టణంలోని కాకతీయ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్‌లో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దొమ్మాటి రవీందర్ ఆధ్వర్యంలో పలువురు చేరారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ మీదుగా తడక సుధాకర్‌గౌడ్, క్యాతం మహేందర్, రాచర్ల సుధాకర్, సోద కుమారస్వామిలకు సభ్యత్వంను అందజేశారు. జిల్లా సంయుక్త కార్యదర్శులు కడపాక రవి, బొచ్చు భూపాల్, బొల్లేపల్లి జగన్, ప్రచార కార్యదర్శి కారుకూరి సతీష్, మారపల్లి చంద్రమౌళి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ కలెక్టర్‌కు వినతి పత్రం

భూపాలపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త

సెప్టెంబర్ 1న నిర్వహించే పెన్షన్ విద్రోహ దినం నిరసన కార్యక్రమంను నిర్వహించుటకు అనుమతి కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి అశోక్‌కుమార్‌కు జేఏసీ చైర్మన్, టిఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు బూరుగు రవికుమార్ వినతి పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసి కన్వీనర్, టిజీవో జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి, టిఎన్‌జీవో సెక్రటరీ దశరథరామారావు, నాయకులు సునీల్, కిరణ్‌కుమార్, మదుసూదన్, రఘుకుమార్, సురేందర్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీదేవి, కిరణ్‌కుమార్, రవిప్రసాద్, శంకరయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి

**పోలీస్ అధికారులకు ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాలు**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం క్రైమ్ మీటింగ్ ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ కిరణ్ ఖరే అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న నేరాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ఎస్పీ పెండింగ్‌లో ఉన్న క్రైమ్ కేసులు, విచారణలో ఉన్న కేసుల పురోగతిని ఒక్కొక్కటిగా సమీక్షి ంచి, వాటిని త్వరితగతిన పూర్తి చేసి కోర్టులకు పంపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజల విశ్వాసం పొందే విధంగా ప్రతి పోలీస్ అధికారి క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. మహిళల భద్రత, పిల్లల రక్షణ, అక్రమ రవాణా, మద్యనిషేధం ఉల్లంఘన, సైబర్ నేరాలు, గూండా కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్లు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, నేరాలు జరగకుండా ముందుగానే నివారించే దిశగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదనంగా, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా బలోపేతం చేయడం, ఇంటెలిజెన్స్ సేకరణ పెంచడం, కొత్తగా వెలుగులోకి వస్తున్న నేర ధోరణులను క్షుణ్ణంగా గమనించి తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందించాలి

-జిల్లా అధనపు కలెక్టర్

లెనిన్‌వత్సల్‌టొప్పో

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

ఆదికర్మ యోగి అభ్యాస్ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పో అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 18మండలాలు, 92గ్రామపంచాయతీల పరిధిలో గిరిజన అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకంలో



భాగంగా ఆధార్‌కార్డు, కులం సర్టిఫికెట్, పీఎం జనరల్ యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, యోజన రేషన్‌కార్డు, సికిల్ సెల్ టెస్టులు రాయడం, వందరోజుల పనిదినాలు, ముద్ర యోజన కింద లోన్స్, ఫారెస్ట్ రైట్ యాక్ట్ విడుతల వారిగా అవగాహన కల్పించడం జరిగింది. హెల్త్, న్యూట్రిషన్, శానిటేషన్, ఎడ్యుకేషన్, ఉపాధి అవకాశాలు, ఆయా శాఖల అన్ని విభాగాలు సమన్వయంతో మద్దతు ఇస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను గిరిజన ప్రజల అభ్యున్నతికై అభివృద్ధికి ఏడు విభాగాలతో మాస్టర్ ట్రైనర్స్, బ్లాక్ ట్రైనర్స్, విలేజ్ మాస్టర్ ట్రైనర్లతో 92హాబిటేషన్లలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గణేష్, దేశీరాంనాయక్, డాక్టర్ కిరణ్‌కుమార్, డియంహెచ్‌వో రవిరాథోడ్, సివిల్ సప్లై అధికారి ప్రేమ్‌కుమార్ అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## కేంద్రం తీసుకొస్తున్న చట్టాలపై చర్చ జరుగాలి

-నియోజకవర్గ యూత్ అధ్యక్షులు నరేందర్

బయ్యారం,ఆగస్టు29,ప్రభాతవార్త:



కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం తీసుకొస్తున్న కీలక బిల్లుల నేపథ్యంలో దేశంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ప్రజాస్వామ్య భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అవినీతిని అరికట్టడం ఎంత అవసరమో ప్రజాస్వామ్య రక్షణ కూడా అంతే అవసరం అన్నారు. బిల్లులను వేగంగా పాస్‌చేయకుండా విస్తృతమైన చర్చ చేయాలన్నారు. ప్రజలతో చర్చ లేకుండా బిల్లులు ఆమోదించడం సరైంది కాదన్నారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లులో ప్రజాప్రతినిధి 30రోజులు జైలుశిక్ష అనుభవిస్తే 31వ రోజు పదవి పోయినట్లే అన్న ప్రతిపాదన ఆందోళనకు గురిచేస్తుందన్నారు. గవర్నర్లు తమ రాజ్యాంగ పరిమితులను మించి ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని దీనిపై సుప్రీంకోర్టు తిరిగి ప్రశ్నించడం దేశ ప్రజలలో ఆలోచన రేకెత్తించే పరిణామం అన్నారు. అవినీతి నిరోధం పేరుతో స్వేచ్ఛను అణగదొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రశ్న తలెత్తకుండా పాలకులు సమన్వయంతో పరిపాలన సాగించాలని చెరుకుపల్లి నరేందర్ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

-ఎమ్మెల్యే మురళినాయక్

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం సహాయనిధి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లకు పైగా రైతు భరోసా నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్‌పార్టీదే అన్నారు. 67మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు 67లక్షల 7వేల, 772విలువ గల చెక్కులను, 27మందికి సీఎం సహాయనిధి కింద 7లక్షల 20వేల, 220రూపాయల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 8లక్షల కోట్ల అప్పులు ఉన్నా పేదల సంక్షేమాన్ని ఆపకుండా కొనసాగిస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ 21వేల కోట్ల రుణమాఫీ, సన్నరకం ధాన్యానికి రూ.500బోనస్, ఏకరానికి రూ.12వేల రైతుభరోసా నిధులను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, పట్టణ, మండల నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు జాగ్రత్తలు పాటించాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఆగస్టు29,ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు జాగ్రత్తలు పాటించాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక కృష్ణకాలనీలో నిర్వహిస్తున్న డ్రైడే ఫ్రైడేను పరిశీలించి టిమోఫాస్, బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. సీజన్‌లో వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా అరికట్టేందుకు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆయిల్‌బాల్స్‌ను మురికికుంటలో వేయాలన్నారు. వర్షాలు భారీగా కురుస్తున్న నేపథ్యంలో నీరు నిల్వ లేకుండా చూడాలని, అక్కడ దోమలు అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరు చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జ్వరం వచ్చిన వెంటనే పరీక్షలు చేయించుకొని మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ సరిత, అంగన్వాడి టీచర్ మాధవి, కాలనీవాసులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

-పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి

-సిపియం డిమాండ్

గార్ల,ఆగస్టు29,ప్రభాతవార్త:



గ్రామాల్లో యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సిపియం జిల్లా కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలువాల సత్యవతిలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు రోజుల పాటు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత సంవత్సరంన్నర నుండి గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడంతో పాలన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. గ్రామాల్లోని డ్రైనేజీల్లో పిచ్చిమొక్కలు పెరిగి దోమలు స్వైరవిహారం చేస్తున్నాయన్నారు. ప్రజలు విషజ్వరాల బారిన పడకముందే గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని లేనియెడల గ్రామపంచాయతీల కార్యాలయాల ఎదుట ఆందోళన నిర్వహిస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆహర్నిశలు కృషిచేసి పార్టీ గెలుపుకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, నాగమణి, ఎల్లయ్య, కొండయ్య, పద్మ, వీరభద్రం, సీతారాం, నరేష్, ఝాన్సీ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతను అరికట్టాలి

గార్ల,ఆగస్టు29,ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించడంలో పూర్తిగా విఫలమైందని వెంటనే యూరియా కొరతను అరికట్టాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి జడ సత్యనారాయణ కోరారు. శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహశీల్దారుకు మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు యూరియా కోసం రేయి అనక, పగలనకా చెకోర పక్షుల్లా తిరుగుతూ చెప్పులు, ఇటుకపెడ్డలు క్యూలైన్లో పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకచోట్ల వరి పొట్టదశకు వచ్చిందని, వరికి మూడుసార్లు యూరియా అవసరం ఉంటుందని సీజన్ దాటిపోయిన తర్వాత యూరియా ఇచ్చిన ఫలితం లేదని వాపోయారు. ప్రభుత్వానికి సరైన ప్రణాళిక, ముందుచూపు కొరవడిందని గత పదేండ్ల నుండి ఇలాంటి సమస్యల లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జీ.సక్కు, వెంకటేశ్వర్లు, మాన్య, రాధ, వెంకన్న, లక్ష్మయ్య, సైదులు, ఉపేంద్ర, నాగమణి, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.



## సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలి

-అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే కనకయ్య ఆగ్రహం

గార్ల,ఆగస్టు29,ప్రభాతవార్త:



అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. శుక్రవారం స్థానిక రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ అధికారుల తీరు పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియాను అందుబాటులో ఉంచే విధంగా వ్యవసాయ అధికారులు చర్యలు చేపట్టాలని, యూరియాను బ్లాక్‌లో అమ్మితే సీజ్ చేయాలని ఆదేశించారు. మండలంలోని ముత్తితండాలో విరిగి ఉన్న విద్యుత్‌స్తంభాన్ని మార్చడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరిని రైతులు, ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా విద్యుత్ ఏఈ పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలు, వసతి గృహాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని, రోడ్లు, మరామత్తులు గుర్తించాలని, వాటర్ ట్యాంక్‌లలో క్లోరినేషన్ చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ పంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేస్తూ విధులు నిర్వహించాలన్నారు. ఈ సమీక్ష సమావేశానికి హాజరుకాని అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని ఆదేశించారు. అనంతరం స్థానిక రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సిఎం సహాయనిధి, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో తహశీల్దారు శారధ, ఎంపిడివో మంగమ్మ, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, రవికుమార్, ప్రభుత్వ శాఖల అధికారులు, చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎయంసి చైర్మన్ రాంబాబు, మండలపార్టీ అధ్యక్షుడు రామారావు, ఝాన్సీ, లక్ష్మీబాయి, వెంకట్‌లాల్, వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, హతిరాం, శ్రీను, యాకుబ్, పాషా, హరికిషన్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేయాలి

తొర్రూరు ఆగస్టు 29 ప్రభాతవార్త

మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ కోరారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలోముదిరాజ్ మహాసభ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ తో కలిసి సహదేవ్ మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తులకు ఎంపీపీ, జెడ్పిటిసి, సర్పంచ్, ఎంపిటీసీ వంటి పదవులు కేటాయించాలని కోరారు. అకాల వర్షాలతో చెరువులు కుంటలు తెగి మత్స్య సంపద కొట్టుకుపోయిందని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు. మత్స్య కార్మికులకు పెన్షన్లు, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. అభయ హస్తం లో



భాగంగా కాంగ్రెస్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ముదిరాజులను బిసిడి నుంచి బీసీ ఏ కి మార్చుతామని హామీ ఇచ్చారని, దానికి కట్టుబడి ఉండాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. సమస్యల సాధనకై ఈనెల 31న మహబూబాబాద్ లోని బాలాజీ గార్డెన్ లో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించే విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా మత్స్య సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ మాట్లాడుతూ.. ముదిరాజుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటు చేస్తూ దానికి తగ్గట్టుగా నిధులు కేటాయించక పోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ కార్పొరేషన్ కు రూ. 3 వేల కోట్లు కేటాయించాలని కోరారు. తెలంగాణ మత్స్య అభివృద్ధి కొరకు తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ కు ఎన్నికలు నిర్వహించాలని, పాలక మండలి ఏర్పాటు చేయాలని వారు కోరారు. చెరువులపై మత్స్యకారులకు మాత్రమే హక్కులు ఉండే విధంగా చట్టం తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల సోమయ్య, నాయకులు చంద్ర మూర్తి, యాకన్న, పులుగుజ్జ మహేష్, కొండా వెంకన్న, రామచంద్రు, గుంటుక కుమార్, పూర్ణచందర్ రవి లు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ

నెల్లికుదురు, ఆగస్టు 30, ప్రభాతవార్త



జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ శుక్రవారం వార్షిక తనిఖీల్లో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఎస్పి పోలీస్‌స్టేషన్‌కు విచ్చేసిన సందర్భంగా పోలీసులచే నిర్వహించిన గౌరవ వందనాన్ని స్వీకరించి మొక్కలను నాటారు. తనిఖీలో భాగంగా పోలీస్‌స్టేషన్లో సీజ్ చేసిన వాహనాలను, స్టేషన్ పరిసరాల్లో పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకం, రికార్డు రికార్డు రూం, రిసెప్షన్‌లో నమోదు చేస్తున్న రికార్డులను పరిశీలించడంతోపాటు పోలీస్‌స్టేషన్లో నూతనంగా ఏర్పాటు చేసిన సిసిటీవి పర్యవేక్షణను ఎస్పీ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... శాంతి భద్రతల్లో మండలంలో ఎటువంటి సమస్యలు లేకుండా నిఘా ఉంచాలని, వినాయక చవిత వేడుకలను నిర్వాహకులు, ప్రజలు పరస్పరం సహకరించుకుని శాంతియుతంగా నిమజ్జనం నిర్వహించుకోవాలని సూచించారు. 2, 3 రోజులకోసారి గ్రామ పోలీసులు ఆయా గ్రామాలను సందర్శించి సమస్యలను తెల్సుకోవాలని, బ్లూకోర్టు, పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సిసిటీవి ఆన్లైన్ డేటా ఏ రోజుకారోజు అప్డేట్ చేయాలని, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా జరుకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డిఎస్పీ క్రిష్ణకిషోర్, డిసిఆర్బి సిఐ సత్యనారాయణ, సిఐ గణేష్, స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు, పోలీసులు పాల్గొన్నారు.

## పచ్చని వనాలతో కూడిన రాష్ట్రంగా చేద్దాం

హరిత మిత్ర అవార్డు గ్రహీత

నెల్లికుదురు, ఆగస్టు 29, ప్రభాతవార్త



ప్రజా హృదయం స్వచ్చంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అమ్మ పేరుతో మొక్కలు నాటారు. ఫోన్ కొట్టు కింది మొక్కలు పట్టు కార్యక్రమంలో ఫోన్ చేసి మొక్కలు కావాలి అని అడిగిన వెంటనే మొక్కలు ఇస్తున్నారు దానిలో భాగంగానే తన క్లాస్ మెంట్ అయిన నెల్లికుదురు కు చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ మల్యాల నర్సయ్య ఫోన్ చేసి మొక్కలు కావాలి అనగానే నెల్లికుదురుకు వెళ్లి మామిడి. నేరేడు. మందారం. షో అన్ని కలిపి 20 మొక్కలు వారి ఇంటి ఆవరణంలో మిగిత క్లాస్ మెట్స్ తో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.....పర్యావరణ పరిరక్షణ కోసం అందరు కలిసి మన బాధ్యతగా రాబోయే భవితరాల కోసం మొక్కలు నాటినట్లు అయితే తెలంగాణను పచ్చని వనలతో కూడిన రాష్ట్రంగా చేయవచ్చని తెలిపారు. ప్రకృతి విధ్వంసం ముందు పేదవాడైన. కోటిశ్వరుడిన ఎవ్వరైనా సమానమేనని తెలియజేస్తూ ఇలాంటి విధ్వంసం నుంచి మానవులు క్షేమంగా ఉండాలి అంటే ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి. ప్లాస్టిక్ కవర్లును ని. జల కాలుష్యం కూడా పాడాలి. చెట్లను నరకడం ఆపి చెట్లను పెంచాలి అని అన్నారు. బత్తిని నవీన్. సిలివేరు శ్రీను పోటుగంటి ఉప్పలయ్య లు పాల్గొన్నారు.

## మహాగణపతి పూజలో ముస్లీం దంపతులు

నర్సింహులపేట ఆగస్టు 29 ప్రభాత వార్త



అన్ని మతాలు ఒక్కటే అనే భావంతో ప్రజలందరూ కలిసిమెలిసి జీవిస్తారు. మత సామరస్యాన్ని చాటి చెబుతూ.. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం గ్రామంలో హిందువులు ఘనంగా జరిపే గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా.. రెండో రోజు శుక్రవారం గ్రామానికి చెందిన రఫీ అనే దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అన్ని మతాల సారం ఐక్యమత్యమనే భావనను తెలియజేస్తూ.. వినాయక చవితి పండుగల్లో తాము పాల్గొని స్వామివారికి పూజలు చేశామని రఫీ దంపతులు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురాలి

నర్సింహులపేట ఆగస్టు 29 ప్రభాతవార్త

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని ఎంపీటీసీ జెడ్పిటిసి సర్పంచ్ వార్డు అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్ అన్నారు . శుక్రవారం మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలందరూ ఐక్యంగా ఉండి డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ గ్రామాల్లో అభివృద్ధికి ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికి తీసుకువెళ్లి గెలుపు కోసం కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గాడి పెల్లి శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి సమన్వయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు దశ్రు నాయక్ సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నేత నాగవెల్లి ముఖేష్ యూత్ గ్రామ అధ్యక్షుడు నరేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగమణి శ్రీనివాసరావు మార్క రమేష్ భుజంగరావు ఏకాంబరం రాములు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం

నెల్లికుదురు, ఆగస్టు 29, ప్రభాత వార్త



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి మరియు ధ్యాన్ చంద్ చిత్రపటాలకు అధ్యాపక బృందం మరియు ప్రిన్సిపాల్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆరిగకూటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి గిడుగు రామ్మూర్తి ఎనలేని కృషి చేశారని ఆయన చూపిన బాటలో నడుస్తూ నేటి విద్యార్థులు పర భాష పరిజ్ఞానంతో పాటు మాతృభాషపై మక్కువను కలిగి ఉండాలని తెలిపారు అలాగే విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. కళాశాల అధ్యాపక బృందం బండి శ్రీనివాస్, కవిరాజ్, ప్రకాష్ బాబు, రఘురాం, శ్రీనివాస్, నాగేశ్వరరావు, రామ్మూర్తి, సుధాకర్, వెంకటేశ్వర్లు, యాకన్న, సతీష్ అధ్యాపకేతర బృందం సైదా, ప్రదీప్ , లక్ష్మణ్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని మందక్రిష్ణ పరామర్శ


నెల్లికుదురు, ఆగస్టు 30, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన మృతుడు ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకులు గుండెపాక ఉప్పలయ్య మృతి చెందిన విషయం తెల్సుకున్న ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద క్రిష్ణ మాదిగ శుక్రవారం మృతుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుని స్నేహితుడు జాతీయ మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద బాస్కర్ మంద క్రిష్ణతో మాట్లాడుతూ.... మృతుడు ఉప్పలయ్య కూతుర్లకు ఏదైన ప్రభుత్వ ఉద్యోగంలో చోటు కల్పించి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఎమ్మార్పిఎస్ నాయకులు, మాలమహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి అండగా ఇజ్జగిరి రాములు

బచ్చన్నపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలంలోని బండనాగారం గ్రామంలో ఇటీవలె మరణించిన మానేపల్లి భూదవ్వ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అండగా నిలిచారు. జిల్లాకాంగ్రెస్ నాయకులు ఇజ్జగిరి రాములు, మండలకాంగ్రెస్ ఉపాధ్యక్షులు అరేళ్ళ భాస్కర్, జంగిలి స్వామి, ఆముదల సుధాకర్‌రెడ్డి, ఎల్లా చంద్రారెడ్డి, ఇజ్జగిరి కరుణాకర్, ఇజ్జగిరి నరేష్, సావదు లక్ష్మారెడ్డి, మానేపల్లి దేవయ్య, యాదయ్య, మల్లయ్య, లక్ష్మయ్య, భూమయ్య, బలరాం, రాములు, నర్సింహులు, ప్రభాకర్, కుంచం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# గ్రామాల్లో ఓటర్ల జాబితాలపై నజర్

గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త

గ్రామపంచాయతీల పరిధిలో వార్డుల వారీగా ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాల పరిశీలనపై రాజకీయపార్టీల శ్రేణులు, యువకులు ధృష్టి సారించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ సిద్ధమవుతున్న క్రమంలో రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు వార్డుల వారీగా రూపొందించన ఓటర్ల జాబితాల పరిశీలన, అభ్యంతరాల స్వీకరణ కొరకు ఆయా గ్రామపంచాయతీల్లో ముసాయిదా ఓటర్ల జాబితాలను అధికారులు ప్రదర్శించారు. దీంతో ఓటర్ల జాబితాల్లో గ్రామస్తులు తమ పేర్లు ఉన్నాయో లేవో చూసుకుంటున్నారు. అదేవిధంగా ఆయా గ్రామాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల శ్రేణులు కూడా ఓటర్ల జాబితాల పరిశీలించి ఓటర్ల పేర్లు ఏమైనా తప్పిపోయాయా అని



క్షుణ్ణంగా వెతికే ప్రయత్నం చేస్తున్నారు. అభ్యంతరాల స్వీకరణకు ఈనెల 30 చివరిరోజు కావడంతో శుక్రవారం గ్రామపంచాయతి కార్యాలయాలు, మండల పరిషత్, తహసిల్ కార్యాలయాల వద్ద ఈ హడావిడి కనిపించింది. ప్రధానంగా పార్టీ అధిష్టానం నుండి పిలుపు ఉన్న క్రమంలో బిఆర్ఎస్పార్టీ శ్రేణులు ఓటర్ల జాబితాలపై తమ పూర్తి ధృష్టిని సారించారు. ఓటర్ల జాబితాలను ప్రత్యక్షంగా నోటీస్ బోర్డులపై చూడడమే కాకుండా సామాజిక మాధ్యమాల్లో పిడిఎఫ్ రూపంలో కూడా ఓటర్ల జాబితాలను పరిశీలిస్తున్నారు. పేర్లు, ఉండే ప్రాంతాలు తప్పుగా ఉన్నా, ఓటరు జాబితాలో అసలు పేర్లే లేకున్నా, కుటుంబ సభ్యులందరి పేర్లు ఒకే వార్డులో లేకున్నా వీటన్నంటిని పరిశీలించి ఈనెల 30న అధికారులకు సమాచారం అందించాలని ఇచ్చిన సూచనల మేరకు శుక్రవారం పంచాయతి కార్యాలయాలు బిజీగా కనిపించాయి. అయితే అందిన అభ్యంతరాలపై అధికారుల పరిశీలన తర్వాత వచ్చే నెల 2న తుది ఓటర్ల జాబితాను ప్రదర్శించనున్నారు.

## క్రీడాకారులకు అధికారుల సన్మానం

గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త



గత సంవత్సరం గూడూరు మండలం నుండి రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో క్రీడల్లో రాణించిన క్రీడాకారులు పలువురిని అధికారులు శుక్రవారం సన్మానించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ సన్మాన వేడుక నిర్వహించారు. అంతకు ముందు మండల పరిషత్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఓ సత్యనారాయణ, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, ఎమ్మీఓ రవికుమార్, ఎంఓఎ అధ్యక్షుడు రేగ పాపయ్య, పిడిలు ఎస్ వెంకన్న, పి వెంకటేశ్వర్‌రావు, జి లక్ష్మి, జి వెంకటేశ్వర్లు, పుష్పనీల, భిక్షపతి, ప్రవీణ్, పిఇటి లక్ష్మయ్య, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీహాల్ నిర్మాణానికి నిధులు

గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త

మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో గౌడ కమ్యూనిటీహాల్ నిర్మాణం కొరకు ఎమ్మెల్సీ పోచంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి నిధులు విడుదల చేసినట్లు ఆ గ్రామానికి చెందిన బిఆర్ఎస్పార్టీ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు తొలి విడతగా రూ.10 లక్షలు మంజూరు కాగా మరో రూ.10 లక్షలు అక్టోబర్ మాసంలో విడుదల చేసేందుకు ఎమ్మెల్సీ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈమేరకు ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డికి గ్రామస్తుల పక్షాన భరత్‌కుమార్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా గ్రామంలో కుటీర పరిశ్రమ కింద పంచాయత్‌రాజ్ శాఖ నుండి ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ ఏర్పాటు కొరకు రూ.3.3 లక్షలు మంజూరయ్యాయని, అదేవిధంగా ఐకెపి కొనుగోలు కేంద్రం వద్ద సిమెంట్ ప్లాట్‌ఫామ్ నిర్మాణానికి రూ.2.50 లక్షలు, గోదాం నిర్మాణం కొరకు రూ.7.50 లక్షలు మంజూరు కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు.

## గూడూరులో విహెచ్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం

గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త

వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్‌పిఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో గూడూరులో నిర్వహించారు. ఈమేరకు స్థానిక అటవీ కార్యాలయ సెంటర్‌లో విహెచ్‌పిఎస్ జెండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి, విహెచ్‌పిఎస్ నాయకులు మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమం గురించి పాలకులను ప్రశ్నించేందుకు మందకృష్ణ మాదిగ విహెచ్‌పిఎస్‌ను స్థాపించి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, ఈ సంస్థ దశలవారీ ఉద్యమాల వల్ల అన్ని క్యాటగిరీల దివ్యాంగుల పెన్షన్ మొత్తం పెంచుకోవడమే కాకుండా అనేక ప్రయోజనాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాశం సాంబయ్య, రుద్ర తిరుపతి, ప్రభాకర్, కొమ్మాలు, సంపత్, జావేద్, శ్రీకాంత్, రాజు, శ్రీరాములు, సాంబయ్య పాల్గొన్నారు.



## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి

గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించి పలువురు లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన ఆర్థికసహాయ చెక్కులను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ శుక్రవారం అందజేసినట్లు కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలునాయక్ తెలిపారు. మహబూబాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలానికి చెందిన 15 మందికి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ కింద మంజూరైన ఆర్థికసహాయ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, కార్యదర్శి సూర గంగయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చంటి స్వామి, నరేష్‌రెడ్డి, ఆర్ రాములు పాల్గొన్నట్లు తెలిపారు.

## గణేషుని సన్నిధిలో వరలక్ష్మి పూజలు

గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండపాల వద్ద సామూహిక వరలక్ష్మి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని సింధూర్ కాలనీ ప్రాంతంలో ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహిస్తున్న గణేష్ మండపం వద్ద శుక్రవారం రాత్రి సామూహిక వరలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించగా మహిళలు భక్తి ప్రపత్తుల మధ్య ఈ పూజల్లో పాల్గొన్నారు. పురోహితుడు నరేష్‌శాస్త్రి ఈ పూజలు వేద మంత్రాల పఠనం మధ్య నిర్వహించారు.

## మడగూడలో ఘనంగా స్పోర్ట్స్ డే

గంగారం ఆగస్టు 29 ప్రభాతవార్త

గంగారం మండలం మడగూడెం ఎహెచ్ ఎస్ లో నేషనల్ స్పోర్ట్స్ డే ను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రపంచ ప్రఖ్యాత హాకీ ఆట మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్బంగా నిర్వహించిన స్పోర్ట్స్ డే లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల నుండి బస్టాండ్ వరకు క్రీడల ప్రాముఖ్యత పై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు రామూర్తి మాట్లాడుతూ ప్రసిద్ధ భారత హాకీ క్రీడ కారుడు ధ్యాన్చంద్ ఒలంపిక్స్ లో మన దేశానికి హాకీ క్రీడల్లో మూడు మార్లు స్వర్ణ పథకాలు సాధించడంలో కీలకపాత్ర పోషించారని, అతనిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు క్రీడల్లో దేశం గర్వించే విదంగా సాధన చేయాలని సూచించారు. ఈ సందర్బంగా కేకు కట్ చేసి ధ్యాన్ చెంద్ కు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలుగు వ్యావహారిక బాషా ఉద్యమానికి పితామహుడు గిడుగు వెంకటరమమూర్తి జయంతి ని తెలుగు భాష దినోత్సవాన్ని పిల్లలు సమక్షంలో పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

కేసముద్రం ఆగస్టు 29 ప్రభాతవార్త




జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఉప్పరపల్లి రోడ్డు నందు వేం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుక నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి రావు , సీఐ సర్వయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ మురళి జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వేం చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో క్రీడాకారులకు హాకీ బ్యాట్స్, బాస్కెట్ బాల్స్, వాలీ బాల్స్, టెన్నికాయిట్ రింగ్ బాల్స్ అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులను శాలువాలతో సత్కరించారు. సంజీవ రెడ్డి మాట్లాడుతూ చదువు ఎంత ముఖ్యమో ఆటలు కూడా అంతే ముఖ్యమని, చదువులో ఆసక్తి, ప్రతిభ పెరగాలంటే క్రీడలు అవసరమని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని, క్రీడల వలన శారీరకంగా, మానసికంగా శక్తి సామర్థ్యాలు పెరుగుతాయియని, క్రీడాకారులకు అన్ని విధాలుగా వేం చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మురళీధర్ రాజ్, బండారు వెంకన్న, కూరెల్లి సతీష్, కదిరే సురేందర్, దస్రు నాయక్, బండారు దయాకర్, వేముల శ్రీనివాస్ రెడ్డి, సాంబయ్య బానోత్ వెంకన్న, రఫీ, తాజోద్దీన్, సుధాకర్, అల్లం గణేష్ యాదవ్, బనిశెట్టి వెంకటేష్, ఎలేందర్, రాజేష్, సుమన్, అరుణ్, ఎండీ సమీర్, హరి కృష్ణ, అభి, మహేష్, ఉప్పునూతల శ్రీను, శేఖర్ రెడ్డి, మురారి, హెచ్ ఎం రాజు, ఎంఈఓ యాదగిరి, పిడి లు కొప్పుల శంకర్, విజయ్ చందర్, తదితరులు ఉన్నారు.

## 31న ముదిరాజ్ మహాసభ జిల్లా సమావేశం

కేసముద్రం, ఆగస్టు 29, ప్రభాతవార్త

తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహ బూబాబాద్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఈనెల 31న బాలాజీ గార్డెన్ లో నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాష్, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుర్రాల మల్లేశం, ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, ఉపాధ్యక్షుడు పిట్టల వెంకట్రాం నర్సయ్య హాజరవుతారని తెలిపారు. జిల్లాలో ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు, ముదిరాజుల రాజకీయ భవిష్యత్ దిశా నిర్దేశం, రానున్న ఎన్నికల్లో ముదిరాజుల పక్షాన నిలబడి ముది రాజులను గెలిపించడం కొరకు భవిష్యత్తు ప్రణాళిక రూపకల్పన చేయుటకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలుపాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ముసాయిదా ఓటర్ల జాబితాపై వివిధ పార్టీల ప్రతినిధులు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా కోరారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో ముసాయిదా ఓటర్ల జాబితా సిద్ధం చేశారు. ఈసందర్భంగా దానిపై అఖిలపక్ష పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికలకమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితా సిద్ధం చేయడం జరిగిందని, జిల్లాలోని వార్డులలో గ్రామపంచాయతీలలో ముసాయిదా



ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 29,30 తేదీలలో అందచేయాలన్నారు. జిల్లాలో 12 మండలాలలోని 280గ్రామపంచాయతీలలో 2534 వార్డులకు గాను 2534 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మహిళా ఓటర్లు 2,02,906 ఉండగా పురుషులు 1,98,466 ఇతరులు 8, మొత్తంగా 4,01,406 ఓటర్లు ఉన్నట్లు తెలియజేశారు. సెప్టెంబర్ రెండవ తేదీన ఫైనల్ లిస్ట్ రూపొందించడం జరుగుతుందన్నారు. ఓటరు మార్పులు, చేర్పులు కూడా దరఖాస్తులు అందించవచ్చున న్నారు. బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయని, సిబ్బంది కూడా సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ అఖిలపక్ష పార్టీ ప్రతినిధుల సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటరెడ్డి, వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుని సన్నిధిలో కుంకుమ పూజలు

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త:

మహబూబాబాద్ పట్టణంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వాడవాడలా గణనాథులు వెలిశాయి. స్థానిక న్యూ హౌజింగ్‌బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. కుంకుమ పూజ అనేది మహిళలకు అత్యంత పవిత్రమైంది. కుంకుమతో పూజిస్తే గణనాథుని ఆశీస్సులు మెండుగా లభిస్తాయని, భక్తులు కోరిన కోర్కెలు నెరవేరుతాయని అదేవిధంగా ఆటంకాలు తొలిగిపోతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. న్యూ హౌజింగ్ బోర్డులోని గణనాథుని వద్ద నిర్వహించిన కుంకుమ పూజలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు మూడు కేజీలతో పసుపు కుంకుమను చేశారు. తల్లాడ పెద్దమమత, చిన్న మమత, సరిత, ఎడ్ల ప్రవీణ, మాడుగుల అనిత, హైమావతి, పద్మ, నవిత, విజయ, రజిత, వందన, పద్మ, ఉమ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల చట్టాలపట్ల అవగాహన కలిగిఉండాలి

### - సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్

జనగామ టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త :



వృద్ధులు వయోవృద్ధుల చట్టాలపట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ అన్నారు. శుక్రవారం జిల్లా న్యాయ సేవధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ ఆదేశానుసారం జిల్లా న్యాయసేవ అధికారి సంస్థకార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ జనగామ పట్టణంలోని గిర్నిగడ్డలోగల రాజేశ్వరి సేవ సదన్ అనాథ వృద్ధాశ్రమంను సందర్శించారు. ఈసందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులను పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. భోజన వసతులు ఎలా ఉన్నాయి? టైం టు టైం పెడుతున్నారా, వృద్ధులకు ఎవరన్నా రక్తసంబంధీకులు ఉన్నారా, వారి పిల్లలు ఏం చేస్తున్నారు, ఈ ఆశ్రమంలో ఉండటానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధాప్య పెన్షన్ వస్తుందా అని అందరిని అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో వస్తున్న దుర్గంధంపట్ల అక్కడే ఉన్న సిబ్బంది, ఆశ్రమ నడుపుతున్న నిర్వాహకురాలిని పిలిచి మరొకసారి సందర్శించినప్పుడు ఇలాంటి వాసన రాకూడదని హెచ్చరించారు. అనంతరం వృద్ధులకు పండ్లు అందచేశారు. అదేవిధంగా వయోవృద్ధుల చట్టాల గురించి వృద్ధులందరికీ వివరించారు. పారా లీగల్ వాలంటీర్లు ఈ వృద్ధాశ్రమంలో ఉన్న వారిసమస్యలను, పూర్తి వివరాలను వ్రాతపూర్వకంగా సేకరించి డిఎల్ఎస్ఏ జనగామకు అందజేయాలని ఆదేశించారు. జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రంతో పాటు రాజేశ్వరి సేవాసదన్ అనాథ ఆశ్రమం నిర్వాహకురాలు రాజేశ్వరి, పిఎల్వి శేఖర్, పాల్గొన్నారు.

## కాకతీయ ప్రభుత్వ కళాశాల లో తెలుగు భాషా దినోత్సవం

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 29 :

స్థానిక కాకతీయ ప్రభుత్వ కళాశాల,తెలుగు శాఖ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ అధ్యక్షతన గిడుగు రామ్మూర్తి జయంతి (తెలుగు భాషా దినోత్సవం) ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశం లో ఎక్కువ మంది మాట్లాడే భాషల్లో తెలుగు మూడవ స్థానంలో ఉందన్నారు. మాతృభాష లో ప్రావీణ్యం ఉంటే ఇతర భాషలు నేర్చుకోవడం తేలిక అని, ఉపాధి కోసం వేరే భాషలు నేర్చినా తెలుగు భాషను మరువద్దన్నారు.తెలుగు శాఖ అధ్యక్షులు డా. లెంక సత్యనారాయణ మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి వాడుక భాష లో సాహిత్య రచన కై చేసిన కృషిని వివరిస్తూ వారి సాహిత్య సేవ కు గుర్తుగా తెలుగు భాషా దినోత్సవం జరుపు కుంటున్నామని తెలిపారు. ఐ క్యూ ఎ సి కో ఆర్డినేటర్. డా. శ్రీనాథ్, అధ్యాపకులు డా. సాయిలు, డా. సీతారాములు, డా. మహేందర్, పంజాల శ్రీనివాస్, స్టాఫ్ సెక్రటరీ. డా. రవికుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకతీయ ప్రభుత్వ కళాశాలలో క్రీడా దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 29 :




జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని, కాకతీయ ప్రభుత్వ కళాశాల హన్మకొండలో క్రీడా దినోత్సవ వేడుకలు కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ మరియు జాతీయ సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గుర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ ధ్యాన్ చంద్ గారి సేవలను కొనియాడారు.కళాశాలలోని విద్యార్థినీ విద్యార్థులు మంచి ఆరోగ్యమును కలిగి, క్రీడలలో పాల్గొని రాష్ట్రస్థాయిలో, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు తీసుకు రావాలని ఆకాంక్షి ంచినారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ శశికాంత్ మాట్లాడుతూ ఈ సంవత్సరము ఆరోగ్యము, స్నేహము, గౌరవము అనే అంశాలపై ప్రాధాన్యతగా తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థిని విద్యార్థులచే క్రీడా ప్రతిజ్ఞ చేయించి,.బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ కమిటీ సభ్యులు డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ ఎల్ సత్య నారాయణ ,ఎన్ ఆర్ సి శ్రీకాంత్ ,ప్రదీప మరియు జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ సీతారాం, డాక్టర్ గన్ సింగ్ ,సంధ్యారాణి వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి రజినీలత, ఐ కే సి కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనాథ్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ రవికుమార్ పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయుడికి సన్మానం

హసన్ పర్తి, ఆగస్టు 29, ప్రభాతవార్త.



జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హసన్ పర్తి జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న శీలం పార్థసారథి ని శుక్రవారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ పార్థసారథిని శాలువాతో సన్మానించారు .వివిధ క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ జాతీయస్థాయిలో బహుమతులను తెచ్చుకోవడం పట్ల పార్థసారథి కృషి ఉందని కొని ఆడాడు. అలాగే ఇటీవలే వాలీబాల్, బాక్సింగ్ క్రీడల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన మాక్ ఎలక్షన్ ను పరిశీలించాడు. ఈ కార్యక్రమంలో మారం తిరుపతి, రైల్వే బోర్డు మెంబర్ దాసరి రాజు, గోడిశాల మమత ,కిసాన్ మోర్చా నాయకులు గంట సత్యం, కుంబర్వర్ సాయి , ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కేయూలో గిడుగు రామ్మూర్తి జయంతి

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 29 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ఆధ్వర్యంలో గిడుగు వెంకట రామమూర్తి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడిగా రామ్మూర్తి సాహిత్య సేవను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని తెలుగుశాఖ అధ్యక్షులు డాక్టర్ మామిడి లింగయ్య చేశారు. ఇంటర్, డిగ్రీలో తెలుగుభాషకు ప్రాధాన్యత ఇవ్వాలని, మాతృభాషను నేటి విద్యా విధానానికి అనుగుణంగా మార్పు చేయాలని పాలక మండల సభ్యులు డాక్టర్ చిర్రా రాజు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కర్రె సదాశివ్, దామోదర్. జట్టి రాజేందర్. ప్రశాంత్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

భూపాలపల్లి జిల్లా : పలిమేల, గణపవరం
మహబూబాబాద్ జిల్లా : మరిపెడ, కురవి, పెద్దవంగర, దంతాలపల్లి
ములుగు : కన్నాయిగూడెం, వరంగల్ : నడిగూడ

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# పెన్షన్ దారులపై ప్రభుత్వానికి చిన్నచూపు

## -ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

నెక్కొండ, ఆగస్టు 29, ప్రభాతవార్త



పెన్షన్ దారులంటే ప్రభుత్వానికి చిన్నచూపు తగదని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలోని మహేశ్వర గార్డెన్‌లోశుక్రవారం ఏర్పాటు చేసిన నర్సంపేట నియోజకకవర్గ పెన్షన్ దారుల సన్నహక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు 9న సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని పెన్షన్ దారులైన వికాలాంగులకు రూ 6 వేలు, వృద్దులు, వితంతువులు ఇతరులకు రూ 4వేలు ఇస్తానన్న ముఖ్యమంత్రి మాటలను వీడియోలను సోషల్ మీడియా ద్వారా సాక్షాలను చూపుతమన్నారు టీఆర్ఎస్ ఉంటే 2 వేలు, నేనొస్తే రూ.4 వేలంటూ నమ్మబలికిన సీఎంగా రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాడాని ఆరోపించారు.20 నెలలుగా పెన్షన్ దారులను, కొత్తగా మంజూరి కావాల్సిన వాటిని పట్టించుకోకుండా ప్రభుత్వం తప్పించుకుంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 45 లక్షల మంది పెన్షన్ దారులు, మరో 10లక్షల మంది కొత్తగా మంజూరు కావాల్సి న వారున్నారని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డికి అధికారంలోకి వచ్చాక ఆ లెక్క మరిచిపోయాడా అని ప్రశ్నించారు. రూ.200 ఉన్న పెన్షన్ నేడు రూ.2 వేల వరకు సాధించేలా పోరాటం చేసిమాకు మీరిచ్చిన హామీని అమలు ఎలా చేయించుకోవాలో కూడా తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన వారు ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ప్రణదీప్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ నెక్కొండ మండల అధ్యక్షులు ఈదునూరి వెంకన్న, నెక్కొండ పట్టణ అధ్యక్షులు కొలకలూరి శంకర్, మండల నాయకులు తడుగుల జనార్ధన్,అలువల లక్ష్మణ్, వినీత్,అనిల్ బిక్షకుంట్ల కొమ్మల్,చెరుకు వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేయాలి

రఘునాథపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త :



జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకుని జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు వై.కుమార్‌గౌడ్ క్రీడాకారులు, క్రీడాభిమానులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవం గా జరుపుకోవడం గర్వకారణమన్నారు. నా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం నా కర్తవ్యం అన్న ధ్యాన్ చంద్ మాటల స్ఫూర్తితో తెలంగాణ ప్రజాప్రభుత్వం క్రీడలకు అధికప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్, మండల మాజీ ఎంపీటీసీ మల్కాపురం లక్ష్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కౌడగాని మోహన్ రావు, మినుముల వెంకట్‌రెడ్డి జాతీయస్థాయి వాలీబాల్ క్రీడాకారుడు జనగామ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి మర్కాల యాదిరెడ్డి, ,టినికైడ్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు ముసిపట్ల విజయ్, కోళ్ల శ్రీను కబ్బడి క్రీడాకారులు కుమార్, ప్రభాస్, సాంబాశివుడు తదితరులు పాల్గొన్నారు

# మధురమైనది మన తెలుగు భాష ప్రిన్సిపాల్ చంద్రమోళి

ప్రభాతవార్త విద్యా విభాగం హన్మకొండ ఆగస్టు 29 :



స్థానికపింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ ,పీజీ కళాశాల(అటానమస్) లో శుక్రవారం నాడు తెలుగు భాషా దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమోళి అధ్యక్షతన నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలుగు వారి మాతృభాష అయిన తెలుగు భాష మధురమైన భాష అని, తేనె లొలుకు భాష అని, అమృతము వంటి భాష అని అట్లాంటి తెలుగు భాషకు గిడుగు చేసిన సేవలు సదా స్మరించదగిన వన్నారు.కార్యక్రమ నిర్వాహకుడు కళాశాల తెలుగు విభాగాధిపతి ఎస్ .మధు మాట్లాడుతూ తెలుగు అజంత భాష అని, తెలుగు భాషను ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని పాశ్చాత్యులు కీర్తించారని,తెలుగు భాషకు గిడుగు చేసిన సేవలకు గుర్తుగా తెలుగు భాషా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.తెలుగు అధ్యాపకు రాలు డా.లక్షీ ్మకాంతం మాట్లాడుతూ వ్యావహారిక భాషా ఉద్యమ పితామహుడైన గిడుగు రామ్మూర్తి పంతులు సేవలు విశిష్టమైనవన్నారు .మరొక తెలుగు అధ్యాపకురాలు రామా రత్నమాల మాట్లాడుతూ తెలుగు మరియు సవర భాషకు ఎనలేని సేవలు చేసిన గిడుగు రావు సాహెబ్ , కళాప్రపూర్ణ వంటి ఎన్నో బిరుదులు , సత్కారాలు పొందారన్నారు. అధ్యాపకురాలు డా.బి.మాధవి మాతృభాష ప్రాధాన్యతను వివరిస్తూ మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకునిర్వహించిన వక్తృత్వ పోటీలో తైసిన్, సాయిశ్రీ,,తబస్సుమ్, శాంతిప్రయ,పాటల పోటీలో ప్రీతి, స్నేహ, పూజిత బహుమతులు పొందారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి

## హనుమకొండ జెడ్పి సీఈవో విద్యాలత

ఐనవోలు,ప్రభాతవార్త



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జడ్పీ సీఈవో విద్యాలత లబ్ధిదారులకు సూ చించారు.శుక్రవారం మండలం లోని కొండపర్తి గ్రామాన్ని సంద ర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణాలను తనిఖీ చేశారు.ఈ సం దర్భంగా ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకుని బిల్లు లను పొందాలని లబ్ధిదారులకు సూచించారు.అనంతరం అంగ న్వాడి కేంద్రాన్ని,ప్రభుత్వ పాఠ శాలను తనిఖీ చేసి చిన్న పిల్ల లకు అందజేస్తు న్న ఆహార ప దార్థాలను,వంట వండుతున్న విధానాలను ప్ర త్యక్షంగా పరిశీ లించి మెనూ ప్రకారం ఆహారం ను అందించాలని సూచించా రు.అలాగే మ ధ్యాహ్న భోజన వంట నిర్వా హకులతో మాట్లా డారు.అనం తరం సానిటేషన్ లో భాగంగా ఫ్రైడే డ్రైడే కార్య క్రమంలో పా ల్గొని నిల్వ ఉన్న మురికి నీటి లో దోమలు గుడ్లు పెట్టిన లా ర్వాలను నాశనం చే సేందుకు ఆయిల్ బాల్స్ ను జి పి సిబ్బం దితో వేయించారు.అలాగే ఉ పాధి హామీ పథ కంలో భాగంగా ఎవెన్యూ ప్లాం టేషన్ జరుగుతున్న పని ప్రదే శాన్ని సందర్శించి మొక్కలను నాటారు.ఈ కార్య క్రమంలో ఎంపిడిఓ నర్మద,ఎంపీఓ రఘు పతిరెడ్డి,ఏపిఓ నక్క కుమార స్వామి,ఈసి ప్రదీప్,పంచాయ తీ కార్యదర్శి లు లక్ష మ్మన్,నిర్మల్ కుమార్,ఫీల్డ్ అసిస్టెంట్ సుశీల ఆశ వర్కర్లు,తదితరులు పాల్గొ న్నారు.

# నేడు వెల్ది మోడల్‌స్కూల్లో స్పాట్ అడ్మిషన్లు

రఘునాథపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త :



స్థానిక వెల్ది మోడల్ స్కూల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ సెకండియర్ వరకు మిగిలిపోయిన సీట్లకోసం స్పాట్ అడ్మిషన్స్ జరుగుతున్నాయని స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ తెలిపారు. తొమ్మిదో తరగతి నుండి ఇంటర్మీడియట్ సెకండియర్ వరకు బాలికలకు హాస్టల్ సదుపాయం కలదు. ఈ స్పాట్ అడ్మిషన్స్ కొరకు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో రేపటిలోగా ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని తెలిపారు. చివరితేదీని ఎట్టి పరిస్థితుల్లో పొడిగించే అవకాశం లేదని తెలియజేశారు. మరిన్నివివరాలకి 9000283113 ఫోన్లో సంప్రదించగలరు.

# సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించిన మండల అధ్యక్షులు

పర్వతగిరి, ఆగస్టు 29, ప్రభాతవార్త



పర్వతగిరి మండలంలోని ఏబి తండ గ్రామంలో సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫర్‌ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఏబి తండ గ్రామంలో విద్యుత్ సమస్య ఉందని మన శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు దిష్టి తీసుకెళ్లగా వెంటనే స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి 17 కరెంటు పొల్లు తో పాటు సింగల్ ఫేస్ ట్రాన్స్ఫారం మంజూరు చేయించి వెంటనే పనులు ప్రారంభించినదుకు కేఆర్ నాగరాజుకి మండల కాంగ్రెస్ పార్టీ తరఫున, గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో కేఆర్ నాగరాజు నాయకత్వంలో తండలకు మోలిక సదుపాయాలు, కరెంటు విద్యుత్ దీపాలు, సైడ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీరు, మారుమూల తండలు కావలసిన అన్ని సదుపాయాలు కల్పించే విధంగా మా నాయకుడు కె నాగరాజు పని చేస్తున్నాడని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ, వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడి తిరుపతి నాయక్, లైన్మెన్ రవి, వేల్పూర్ రమేష్, వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మాలోతు రవి, బూత్ కన్వీనర్ శ్రీనివాస్,సీనియర్ నాయకులు కిషన్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, వీరన్న, హట్య నాయక్,చాంప్లా నాయక్, వెంకన్న,కుమార్, దౌ లత్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు కత్తుల వెంకన్న, బీసీ సెల్ మండల నాయకులు దొనికి కొమురయ్య, ఏబి తండ గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు, బూత్ కన్వీనర్లు, వివిధ హోదాలో పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మధురమైనది మన తెలుగు భాష ప్రిన్సిపాల్ చంద్రమోళి

ప్రభాతవార్త విద్యా విభాగం హన్మకొండ ఆగస్టు 29 :

స్థానికపింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ ,పీజీ కళాశాల(అటానమస్) లో శుక్రవారం నాడు తెలుగు భాషా దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమోళి అధ్యక్షతన నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలుగు వారి మాతృభాష అయిన తెలుగు భాష మధురమైన భాష అని, తేనె లొలుకు భాష అని, అమృతము వంటి భాష అని అట్లాంటి తెలుగు భాషకు గిడుగు చేసిన సేవలు సదా స్మరించదగిన వన్నారు.కార్యక్రమ నిర్వాహకుడు కళాశాల తెలుగు విభాగాధిపతి ఎస్ .మధు మాట్లాడుతూ తెలుగు అజంత భాష అని, తెలుగు భాషను ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని పాశ్చాత్యులు కీర్తించారని,తెలుగు భాషకు గిడుగు చేసిన సేవలకు గుర్తుగా తెలుగు భాషా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.తెలుగు అధ్యాపకు రాలు డా.లక్షీ ్మకాంతం మాట్లాడుతూ వ్యావహారిక భాషా ఉద్యమ పితామహుడైన గిడుగు రామ్మూర్తి పంతులు సేవలు విశిష్టమైనవన్నారు .మరొక తెలుగు అధ్యాపకురాలు రామా రత్నమాల మాట్లాడుతూ తెలుగు మరియు సవర భాషకు ఎనలేని సేవలు చేసిన గిడుగు రావు సాహెబ్ , కళాప్రపూర్ణ వంటి ఎన్నో బిరుదులు , సత్కారాలు పొందారన్నారు. అధ్యాపకురాలు డా.బి.మాధవి మాతృభాష ప్రాధాన్యతను వివరిస్తూ మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకునిర్వహించిన వక్తృత్వ పోటీలో తైసిన్, సాయిశ్రీ,,తబస్సుమ్, శాంతిప్రయ,పాటల పోటీలో ప్రీతి, స్నేహ, పూజిత బహుమతులు పొందారు.